

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 252 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, డిసెంబర్, 14 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక: భట్టి



**హైదరాబాద్,డిసెంబర్,13, తెలంగాణ పత్రిక :** గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అ న్నారు. డిసెంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న జాతీయ ఇం ధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా.. తెలంగాణలో విద్యుత్ పొదుపు వేడుకలు జరగనున్నట్లు చెప్పారు.
తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్-2025ను శుక్రవారం ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు.' '2035 నాటికి 40 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తోంది.

## మహాకుంభ మేళాలో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు: మోదీ



**న్యూఢిల్లీ,డిసెంబర్ 13:** అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళా కు సంబంధించి పలు ప్రాజె క్టులను ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవాల్లో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించు కోబోతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులను, అధికారులను ప్రధాని అభినందించారు. "ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహాకుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం. భారత్ అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు" అని ప్రధాని పేర్కొన్నారు. చేరుకోలేని ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయో గిస్తా రని.. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## పార్లమెంటుపై దాడికి.. 23 ఏళ్లు..



### అమరులకు నేతల నివాళులు

**న్యూఢిల్లీ,డిసెంబర్13:** పార్లమెంటు ఉగ్రదాడి జరిగి 23ఏళ్లు అయిన సందర్భంగా అమరులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. ఉగ్రవాద శక్తులకు వ్యతిరేకంగా దేశం పోరాడుతుందన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారత్ దృఢసంకల్పంతో ఉందన్నారు. అమరులైన వారికి దేశం కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. "2001లో పార్లమెంటును రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులకు నా హృదయపూర్వకమైన నివాళులర్పిస్తున్నా.వారిధైర్యం,నిస్వార్థ సేవ మాకు స్ఫూర్తిని స్తూనే ఉంది.వా రందరికీ,వారి ్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇకపోతే, 2001న పార్లమెంట్ కాంప్లెక్స్‌పైపాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా,జైషే మహ్మద్‌ఉగ్రవాదులు దాడి చేసితొమ్మిది మందిని హతమార్చారు. కాగా పార్లమెంటు దాడిలో అమరులైనవారికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్,ప్రధాని నరేంద్ర మోడీ,లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా), కాంగ్రెస్‌చీఫ్ మల్లికార్జున ఖర్గే సహా కేంద్రమంత్రులు, ఎంపీలు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. సీఐఎస్‌ఎఫ్‌సిబ్బంది అమరవీరులకు సంతాపం తెలిపారు. అమరులను గుర్తుచేసుకుంటూ కొద్దిసేపుమౌనం పాటించారు. సమావేశాలు ప్రారంభమైన తర్వాత కూడా అమరవీరులకు ఉభయసభల్లో అమరులకు నివాళులర్పించారు.

## వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ. 1,800 కోట్ల గ్రాంట్‌ను విడుదల చేయండి

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సీయం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్,13, తెలంగాణ పత్రిక :** రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావల్సిన గ్రాంటుపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీక రించారని ఆయన గుర్తుచేశారు.

## ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో ముగ్గురికి చోటు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13:** ఈ ఏడాదికి గానూ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, హెచ్ సీఎల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ రోషిణీ నాడార్ మల్హోత్రా, బయోకాన్ ఫౌండర్ కిరణ్ మజూందర్ షా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. కాగా.. ఈసారి ఫోర్బ్స్ జాబితాలో చోటు సంపాదించుకున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మరో అరుదైన ఘనత సాధించారు. వరుసగా ఆరోసారి నిర్మలకు ఈ జాబితాలో చోటు దొరికింది. త్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు.
భారత్ 4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకుప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. భారత్ 4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకోవడం, ప్రపంచవ్యాప్తంగా భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు నిర్మలా కృషి చేశారు. భారత్‌లో తొలి,పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీ యాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్,
బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. వరుసగా ఆరోసారి ని ర్మలకు ఈ జాబితాలో చోటు దొరికింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు.
భారత్ 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకోవడం,గతేడాది



ఆమె32వ స్థానంలో ఉన్న ఆమె.. ఈఏడాది ర్యాంకింగ్ లో ఎగబాకారు. మరో ఇద్దరు..ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు.
హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్రపథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె శక్తిమంతమైన మహిళగా 91వ స్థానంలో నిలిచారు. 1978లో కిరణ్ మజూందర్ షాబయోకాన్‌నునెలకొల్పారు. ఆతర్వాత కాలంలోఆమెభారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెూర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

## రాజ్యాంగం విధ్వంసానికి వాళ్లు చేయని ప్రయత్నం లేదు..



### కేంద్రంపై లోక్‌సభలో ప్రియాంకాగాంధీ ఫైర్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13:** తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపడి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రియాంకాగాంధీ.. పార్లమెంట్‌లో తన తొలి ప్రసంగంలోనే అదరగొట్టారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ఆమె కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ప్రియాంక పాల్గొన్నారు.
భారత రాజ్యాంగం దేశానికి ఒకసురక్ష కవచమని, ఆరక్షణ కవ చాన్నిబద్ధలు కొట్టేందుకు గత 10ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. 'రాజ్యాంగం ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది.
పౌరులకు న్యాయం చేస్తుంది. అందరినీ ఐక్యంగా ఉంచుతుంది. పౌరుల హక్కులను కాపాడుతుంది. ఇలాంటి రక్షా కవచాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు గత పదేళ్లుగా అన్ని రకాల ప్రయత్నాలు చేయడం బాధాకరం' అని ప్రియాంకాగాంధీ అన్నారు.'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక,రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రైవేటీకరణతో రిజర్వేష న్‌లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది' అని ఆరోపించారు.

## ఒక్క ఫోన్ కాల్‌తో యుద్ధాన్ని ఆపగలిగే ప్రధాని.. బంగ్లా అల్లర్లను ఆపలేరా?: ఠాక్రే



**ముంబయి,డిసెంబర్ 13:**బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్లమెంటుకు తెలియజేయాలని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేకోరారు. ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ భాజపా పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు. "బంగ్లాదేశ్‌లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు. ఇస్కాన్ కార్యాలయాలను తగలబెట్టారు. అయినా ప్రధాని మోదీ మౌనంగానే ఉన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తిఉన్న ప్రధాని..బంగ్లాదేశ్‌లో హింసను మాత్రం ఆపలేరా?" అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. బంగ్లాలో జరుగుతున్న ఘటనలకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరి తరఫున మోదీని అభ్యర్థిస్తున్నా నని ఆయన పేర్కొన్నారు.ఐక్యత గురించి మన దేశంలో ప్రసంగాలు చేయడంతో ఉపయోగం లేదని.. భారతీయులను హింసకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రపంచ దేశాలను చుట్టివచ్చే కార్యక్రమాలలో బిజీగా ఉండడం వల్ల ఆయనకు ఎంపీలను కలిసే సమయం కూడా ఉండట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ తరచుగా విదేశీ పర్యటనలకు వెళ్తుండడం వల్లఆయనకు మణిపూర్ అల్లర్లు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస గురించి తెలిసిఉండకపోవచ్చని అన్నారు.

## రాష్ట్రంలో ప్రతి పేదవారి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుంది : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,డిసెంబర్,13, తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలో ప్రతి పేదవారి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ హౌస్ మోడల్ నమూనా ఇంటి నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని, ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారని తెలిపారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్నామని,80లక్షల మంది ఇందిరమ్మఇళ్లకోసం అభ్యర్థించారనిఅన్నా రు.లబ్ధిదారులు ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో, వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తామని, ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగాలక్ష రూపాయలు ఇస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 580 మోడల్ హౌస్ లు, సంక్రాంతి నాటికి కూసుమంచి లో మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు ఇళ్లు ఇస్తే కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఎవరు ఇళ్లు వారే నిర్మించుకు నే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నామని, ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖా స్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారికుటుం బసభ్యులు దరఖాస్తు చేసుకోవ చ్చని పేర్కొన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో కండీషన్ లుపెట్టిఇళ్లు ఇవ్వకుండా తప్పించుకునే ప్రభుత్వం కాదన్నారు. పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది.

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో “కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్

## - క్లాస్ రూమ్ టు కార్పొరేట్ “ అనే అంశంపై వర్క్‌షాప్‌ను యంబిఏ విభాగము నిర్వహణ

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక)కిట్స్ వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్- యం బి ఎ విభాగము కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %ఽ% సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) “ కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్- క్లాస్ రూమ్ టు కార్పొరేట్ (కార్పొరేట్‌కు తరగతి గది)” అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను విద్యార్థుల %ఽ% అధ్యాపకుల సాంకేతిక మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్య ల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం కు ముఖ్య అతిథి గా గ్లోబల్ ట్రైనర్ మరియు విజిటింగ్ ప్రొఫెసర్, ప్రొ. రమేష్ వేముగంటి ప్రసంగించారు. ఇది 13 డిసెంబర్, 2024న కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి గారు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే %ఽ% కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ గారు కళాశాల కోసం విద్యార్థుల %ఽ% అధ్యాపకుల సాంకేతిక యాజమాన్య మెళకువలు విజయవంత%శీ%గా నిర్వహించడం పట్ల యం బి ఎ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కార్పొరేట్ ట్రైనర్ మరియు విజిటింగ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ రమేష్ వేముగంటి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం ఉన్నవారు, నిరంతర పోరాట పటిమ, సాధన, డిజిటల్ ఆలోచనలతో కూడిన మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం, వ్యాపార చతురతతో విద్యార్థులను రేపటి గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్‌లుగా తీర్చిదిద్దడం ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యమన్నారు. కార్పొరేట్ రంగాలలో ఉత్తమ ఉద్యోగాలలో పోటీ పడటానికి మరియు సరైన వైఖరిని పెంపొందించడానికి మొత్తం అవగాహన కల్పించారు. అనుభవం జ్ఞానాన్ని తెస్తుంది. మీ భవిష్యత్తు మీ కృషి పట్టుదల, నైపుణ్యాభివృద్ధి పై ఆధారపడి ఉంది అని సగర్వంగా తెలుపుతూ ఆయన ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ వర్క్‌షాప్ ఇన్‌స్టిట్యూట్ ప్రయోజనం కోసం విజ్ఞాన యోగ్యమైన సమాచారం మరియు దూరదృష్టితో కూడిన ప్రదర్శన అని తెలిపారు. సంతృప్తికి పరిమితి లేదు. అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న ఆధునిక



సాంకేతిక రంగాలపై విజ్ఞానం మరియు నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇది ఒక రకమైన యాజమాన్య సాంకేతిక వేదికగా నిలచింది. అని సగర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్. పి. సురేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, %ఽ% పి ఆర్ ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్ లు, కిట్స్ వరంగల్ యొక్క 60 మంది యం బి ఎ విద్యార్థులు, అధ్యాపకులు, డాక్టర్. జి. రత్నాకర్, డాక్టర్. సునీత చక్రవర్తి, డా.ఎస్.సారిక, కె. శశాంక్, డా. కె. జైపాల్, శ్రీమతి. టి. త్రివేణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇనుగుర్తి లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



**( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 13:** మండల కేంద్రం ఇనుగుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శుక్రవారం ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి, తహసిల్దార్ ఆకుల రవి హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి విడతలో ప్రభుత్వ ఆదేశానుసారం ఇళ్ల స్థలాలున్న నిరుపేదల కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంత్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొణతం ప్రభాకర్,సలీమ్,అజయ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా నేత లు చిన్నాల కట్టయ్య, బాబురావు,కుంచాల రమేష్,కొణతం రాములు, కొలిపాక నారాయణ,వల్లముల మురళి, బండి వెంకన్న, ప్రశాంత్,అల్లపు రాములు,పరుపాటి రామన్న,చిన్నాల వెంకన్న,చిట్టబోయిన యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత మామ భయం అట్రాసిటీ కేసు...

## ఇద్దరు అనుచరులపై కూడా కేసు నమోదు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:13** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు, శాసన మండలి సభ్యురాలు, బిఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మామ రామ్ కిషన్ రావు తో పాటు అతని అనుచరులపై నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో అట్రాసిటీ కేసు నమోదు 2020 లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు చిన్న కుమారుడు అరుణ్ రావు నుంచి ప్లాట్ నెంబర్ 305 కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని బాధితుడు గోపి వెల్లడించారు. ప్రస్తుతం ఆ అపార్ట్మెంట్లో 30 ఫ్లాట్లు ఉన్నాయని 28 కుటుంబాలను నివాసం నివాసముంటున్నారన్నారు ఆ అపార్ట్మెంట్ కు ప్రధాన రహదారి నుంచి రోడ్డు ఉందని నమ్మించడంతో మరికొందరు ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్లో ఫ్లాట్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రామ్ కిషన్ రావు అపార్ట్మెంట్ రోడ్డుపై కన్ను వేసి అతని అనుచరులతో కలిసి రహదారిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు దానిని అపార్ట్మెంట్ వాసులు అడ్డుకున్నారన్నారు. రాం కిషన్ రావు తో పాటు తో అతని అనుచరులు చాలాసార్లు బెదిరించిన భయపడకపోవడంతో రామకృష్ణారావు తన సహచరులతో కలిసి ఈనెల 10వ తేదీన రోడ్డుపై ఇంత గ్రిల్ చుట్టి రోడ్డుపై రేకులతో కప్పి రహదారికి అడ్డ వేశారన్నారు మీరు అక్రమంగా భూమిని లాక్కొని రోడ్డును ఎందుకు మూసి వేస్తున్నారంటూ ప్రశ్నించినందుకు రాం కిషన్ రావు. అతని అనుచరులు



సుధాం రవిచందర్ నాగేష్ తదితరులు గాదారి గోపిని బూతు మాటలు తిడుతూ దుర్భాషలాడుతూ తిట్టడమే కాకుండా కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ తతంగమంతా అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న వైష్ణవి. పద్మ. చందన. దేవేందర్ శ్రావణి తో పాటు గోపి భార్య అక్కడే ఉండి గమనించారు గోపి వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు అపార్ట్మెంట్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న వారిని అడిగి వివరాలు తెలుసుకొని గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు, ఎమ్మెల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు తో పాటు అతని అనుచరులు సుధాం రవి చందర్ నగేష్ లపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ రూరల్ ఎస్సై ఆరిఫ్ తెలిపారు.

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేదించాలి

## - ఆయిల్ ఫ్రెడ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్






**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** ఆయిల్ ఫాం సాగు 2024-25 సంవత్సర లక్ష్యాన్ని తప్పనిసరిగా చేధించడానికి అధికారులు పనిచేయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లా లోని ఆయిల్ ఫ్రెడ్, వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫ్రెడ్, వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12,200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని...సంవత్సరానికి గాను 4000ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఈ సంవత్సరం 1817 ఎకరాలు డిడిలు కట్టించగా అందులోను 1020 ఎకరాల్లో మొక్కలు పెట్టడం పూర్తి అయ్యిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.. జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని అన్నారు. ఆయిల్ ఫాం కర్మాగారం సైతం వచ్చే ఏదాది మార్చి లోపు పూర్తి అవుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ ఫాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలని చెప్పారు. గ్రామాల్లో ఆయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలన్నారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలన్నారు. పెద్ద భూస్వాములే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రెడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100 శాతం పూర్తి లక్ష్యాన్ని చేదేవిధంగా పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ పాత్రికేయుల సమావేశం

## - ప్రభుత్వ పాఠశాలలకు సిసి కెమెరాలకు దాతలు ముందుకు రావాలి
## - మైనర్ వాహనాలు నడుపుతే కఠిన చర్యలు తప్పవు.
## - ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో

**ముస్తాబాద్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల :** ముస్తాబాద్ మండల ఎస్సై సిహెచ్ గణేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని,ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని తెలిపారు.నేరాల సంఖ్య తగ్గించుటకు, శాంతిభద్రతలను కాపాడుటలో,తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు తిరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వడానికి, ఇతర విషయాల్లో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు.మండలం గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాల యందు సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు.. దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.చాలామంది ప్రజలు వాహనాలు నంబర్ ప్లేటు లేకుండా




వాహనాలు నడుపుతున్నారని వాటిపై స్పెషల్ డ్రైవ్ చేస్తూ 120 మందిపై చలానా వేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం నుండి మైనర్ వాళ్ళు వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే కఠిన చర్యలు..తీసుకుంటామని. తెలిపారు. వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.మైనర్ వాళ్లకు బండి. వెహికల్ తల్లిదండ్రులు గాని.వెహికల్ ఓనర్ గాని ఇచ్చిన మైనర్లు పట్టుబడిన. వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.. తల్లిదండ్రులు వారి పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వద్దని ప్రమాద బారి నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు.

# గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు

## -జిల్లా ఎస్పీడా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 13:-** నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాల్లో 8080 మంది డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలకు హాజరు అవుతారు. ఈ నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.



పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామ ముఖ చిత్రం ద్వారా రైతులకు అవగాహన

**హుజురాబాద్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)**గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు శుక్రవారం రోజు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసి హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక వద్ద గ్రామ ముఖ చిత్రం ద్వారా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం ద్వారా ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం , సంపద ర్యాంకింగ్, కాలక్రమం, చపాతి పటం,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న అంశాలపై అవగాహన



కలిపించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కే.వి.కె శాస్త్రవేత్తలు మహేష్ ,అశోక్ , విష్ణు వ్యవసాయ విద్యార్థినిలు వాసవి, ప్రవలిక,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి, సాత్విక పాల్గొన్నారు.

# పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

## -లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్, డిసెంబర్-13 (తెలంగాణ పత్రిక) :** పల్లె దంత సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటే టి సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్,తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఉచిత పల్లె దంత సేవా కార్యక్రమంలో భాగంగా దంత వైద్యంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరానికి సుల్తానాబాద్ మండల పరిసర ప్రాంత ప్రజలు తమ దంత సమస్యల చికిత్సతో పాటు దంతాల రక్షణ కొరకు అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,టీడీఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదీప్ పాల్గొన్నారు.




# ఒరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరైన ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి : (ప్రతినిధి(తెలంగాణ పత్రిక)డిసెంబర్ 13** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తుంగతుర్తి శాసన సభ్యులు గౌరవ శ్రీ. మందుల సామేలు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, మండల ఉపాధ్యక్షులు నారాయణదాసు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఒరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరైన మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ జగదీశ్వర్ రెడ్డి

**తుంగతుర్తి : (ప్రతినిధి(తెలంగాణ పత్రిక)డిసెంబర్ 13** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ. జగదీశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, పార్టీ నాయకులు రవికుమార్, జిల్లా నాయకులు గుండె గాని రాములు గౌడ్, గుడిపాటి వీరయ్య, కదారి దాసు, ఉప్పుల నాగమల్లు, సుధాకర్, గోపగాని వెంకన్న, కోప గాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# దరిపల్లి పాఠశాలలో మాక్ అసెంబ్లీ

**తెలంగాణ పత్రిక డిసెంబర్ 13 చిన్నశంకరంపేట:**మండలంలో దరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా వైష్ణవి, స్పీకర్గా అఖిల, ఉపముఖ్యమంత్రిగా సంజన, మంత్రులుగా మహేష్, శ్రావణి, స్వాతి, శ్రావ్య, వినయ్, లు మాక్ అసెంబ్లీ లో వ్యవహరించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని యువతకు నిరుద్యోగ అవకాశాలు కల్పించాలని మాక్ అసెంబ్లీ లో మంతులు ప్రకటించారు. మాక్ అసెంబ్లీ విద్యార్థులు నిర్వహించడం పట్ల పాఠశాల విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఈ నగరాలకు ఏమైంది..?

ఎక్కడైనా నగరాల విస్తరణ, పురోగమనం.. అక్కడి అసంఖ్యాక శ్రామికులు చెల్లించే జీవన మూల్యాల ఫలితమే. ఈ నగరాలే మానవ నాగరికతా వికాసాన్ని కాలగమనంలో ఆయా దశల్లో ప్రతిఫలిస్తాయి. మరికొన్ని కాలానికి సాక్షిగా నిలిచాయి. మహానగరాల జీవితం– ఆ దేశపు చరిత్ర–సంస్కృతితో పెనవేసుకొని వుంటుంది. అలాంటి మహానగరాల్లో దేశరాజధాని ఢిల్లీ సహా కోల్‌కత్తా, ముంబాయి, బెంగళూరు, చెన్నరు, హైదరాబాద్ వంటివి చాలానే వున్నాయి. ఈ మహానగరాల చరిత్ర, కీర్తి పేరుకు మాత్రమే.. ఇక్కడి జీవనం మహానరకం. ఈ నగరాలను విశ్వనగరాలుగా తీర్చిదిద్దాలనుకుంటున్నాయి మన ప్రభుత్వాలు. కానీ, చిన్నపాటి వర్షాలను, ఓ మోస్తరు ఎండలను కూడా తట్టుకోలేక విశ్వగురువుల కలలు గాలిబుడగల్లా పేలిపోతున్నాయి. మ్యాన్‌హోల్స్ నోళ్లు తెరుస్తున్నాయి. కొన్ని నగరాల్లో పడవలు వాడాల్సివస్తోంది. సంపన్నుల విలాసవంతమైన భవనాలు కూడా నీళ్లలో చిక్కుకుంటున్నాయి. అసలు ఈ మహానగరాలకు ఏమైంది? ఎందుకిలాంటి పరిస్థితి ఏర్పడుతోంది? అది ఒక వైభవోజ్వల మహాయుగం– వల్లకాటి అధ్వాన్న శకం, వెల్లివిరిసిన విజ్ఞానం– బ్రహ్మజెముడులా అజ్ఞానం, భక్తి విశ్వాసాల పరమపరిధవం– పరమ పాషండాల ప్రల్లద కల్లోలం, స్వర్గానికి రాచబాట పుచ్చుకున్న జనం– నడుస్తున్నారు నరకానికి సూటిగా, అరుస్తున్నారు అధికార కంఠాలు, అంతా అమోఘంగా వుందని' అంటూ ఫ్రెంచి విప్లవం సమయంలో రెండు మహా నగరాల స్థితిగతులను చార్లెస్ డికెన్స్ 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' (రెండు మహానగరాలు) నవలలో కవితాత్మకంగా వర్ణిస్తాడు. 'భారతదేశంలోని మహానగరాల నేటి దుస్థితి నాటి పరిస్థితికి ఏమాత్రం తీసిపోదు' అంటారు ఈ నవలను అనువదించిన తెన్నేటిసూరి. అది చెన్నరు అయినా, హైదరాబాదైనా, బెంగళూరైనా వానలు పడితే చెరువులు. వానల్లేకున్నా ట్రాఫిక్ చెరువులు. వాయుకాలుష్యంతో ఢిల్లీ అతలాకుతలమ వుతున్నది. ప్రతిసారీ ముంబైలో వచ్చే వరదలకు జనజీవనం స్తంభించిపోతున్నది. మహానగరాలు అనగానే మనకు గుర్తొచ్చేది ఆకాశాన్నంటే భవనాలు, అపార్ట్‌మెంట్‌లు, కాంక్రీట్ రోడ్లు. "ఇది అత్యంత మంచికాలం..ఇది అత్యంత చెడ్డకాలం" అన్న ప్రారంభ వాక్యాలతో 'టేల్ ఆఫ్ టూ సిటీస్' ప్రారంభమవుతుంది. ఆ నవల్లో డికెన్స్ రాసింది రెండు దేశాల్లోని రెండు రాజధాని పట్టణాల గురించి. మనం ఇక్కడ స్పృశిస్తున్నది ఒకే దేశంలోని వివిధ పట్టణాల గురించి! అన్నింటిదీ ఒకటే బాధ. అన్నిటికీ ఒకే గాథ! చెరువులు, చెట్లు, అడవులు, వాగులు, వంకలు ఆక్రమణల పాలవుతున్నాయి. అడవుల్లో వుండాల్సిన జంతువులు.. జనవాసాల్లోకి చొరబడుతున్నాయి. కుండపోత వర్షాలు, భరించలేని ఎండలు సర్వసాధారణ మయ్యాయి. ప్రకృతి విపత్తుకి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు తేల్చేస్తున్నారు. అయినా, ప్రకృతిని ప్రకృతిలా వుండనీయడంలేదు. నగరీకరణ, సుందరీకరణ పేరుతో ప్రకృతి సహజత్వం విధ్వంసమౌతోంది. ఇప్పటికీ ఈ మహానగరాల్లో దశాబ్దాల నాటి డ్రైనేజీ వ్యవస్థే కొనసాగుతోంది. వేసవిలో చెమట్లు కారే రద్దీ, వానాకాలంలో ఒళ్లంతా బురద పూసే నీటి గుంటలు తప్ప పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక వసతుల్లో మార్పులుండటం లేదు. 'నా నగరాన్ని మహాసముద్రంలో చేపల్లా నిండిపోనీ జనంతో' అంటాడు కులీ కుతుబ్‌షా నాలుగు శతాబ్దాల మహానగరం హైదరాబాద్‌ను ఉద్దేశించి. పరిధిని మించి పెరిగిన జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేకఇప్పుడు తలబాదుకుంటున్నారు. మిగతా నగరాల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో బహిరంగంగా చెత్తవేయడం నేరం. కానీ, మన దేశంలో పట్టించుకునే నాథుడే లేదు. 'మహానగరాన్ని నిర్మించిన/ నిర్మిస్తున్న మనుష్యుల/ మమతలు తినేసిన ఉప్పుగాలి/ అంతశ్చైతన్యాన్ని అంతం చేసి నవ్వుకున్న నగరం/ పెరుగుతూంది/ నిశ్శయంగా విస్తరిస్తూంది' అంటారు కవి నిఖిలేశ్వర్. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులు చెరపట్టకుండా కాపాడుకోవాలి. అప్పుడే మన మహానగరాలు విశ్వనగరాలుగా శిరమెత్తుతాయి.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

-గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ ప్రతాపరెడ్డి



కొండపాక, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక)బిఆర్ఎస్ లో పని చేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటామని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ కార్యకర్తల మల్లం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శుక్రవారం రెండు లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్ ను ఆయన అందజేశారు. అనంతరం దుద్దెడలో పార్టీ యువజన విభాగం నాయకుడు ఆరెళ్ళ అఖిల్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అఖిల్ ని పరామర్శించారు. దుద్దెడ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు జనగామ హరికిషన్ గౌడ్ తండ్రి జనగామ నారాయణ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మండలంలోని మర్పడగ గ్రామంలో గున్నాల మల్లేషం నానమ్మ లచ్చవ్వ ఇటీవల చనిపోగా వారిని, బిఆర్ఎస్ కార్యకర్తలు మెరుగు మల్లేశం, దమ్మి బాలయ్య ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో పని చేస్తున్న కార్యకర్తల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు ర్యాగళ్ల



దుర్గయ్య, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పెద్దంకుల శ్రీనివాస్, నాయకులు దోమల ఎల్లం, గోనె శ్రీనివాస్, ఏమల్ల రాజిరెడ్డి, బొద్దుల తిరుపతి, చెల్లపురం కనకయ్య, అంబటి మల్లయ్య, మాల్లోజు మల్లిమార్జున్, దర్గా సాయి, కోడెల మల్లేశం, చిలుముల శ్రీనివాస్, చిలుముల శ్రీరాములు, గిరాయపల్లి యాదగిరి, కొల ప్రసాద్, చాలిక నరేష్, బొంతల శ్రీనివాస్ రెడ్డి, కొల కిష్టయ్య, నల్లల రాములు, మెరుగు రాములు, చిక్కుడు భాను, గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుక కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ,



కాజీపేట మండలాలకు వేడుకల నిర్వహణకు రూ. 2 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ. సంకినేని వెంకటేశ్వరరావు





తుంగతుర్తి : (ప్రతినిధి(తెలంగాణ పత్రిక)డిసెంబర్ 13 సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ. సంకినేని వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,ఉప్పుల లింగయ్య, నారాయణదాసు శ్రీకాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఉధృతం





కొండపాక, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె రోజురోజుకు తీవ్రతరం అవుతుంది. మండల వనరుల కేంద్రంలో మిస్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఐఆర్పి మెసెంజర్లు, ప్రాథమిక పాఠశాలలోని సీఆర్పీలు, ఉన్నత పాఠశాలలోని పిటిఐలు, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయినిలందరూ మూకుమ్మడిగా సమ్మెబాటపట్టారు. దీంతో మండల వనరుల కేంద్రంలో అన్ని రకాల సేవలు నిలిచిపోయాయి. కేజీబీవీ పాఠశాలల్లో తరగతి బోధన ఆగిపోయింది. ప్రభుత్వ పెద్దలు మొదటి విడత చర్చలు జరిపినప్పటికి ఎలాంటి పురోగతి సాధించలేదు. ఉద్యోగులకు ఎలాంటి హామీ లభించకపోవడంతో సమ్మె కొనసాగింపు నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేస్కేల్ అమలు చేయాలని కోరుతున్నారు. హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నారు. మహిళలకు ఆరు నెలల రోజులు ప్రసూతి సెలవులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రీ ఎంగేజ్మెంట్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన మేరకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని కొండపాక మండల వనరుల కేంద్రం మిస్ సురేందర్, పలువురు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు పలు వినతులతో కూడిన పత్రాన్ని ఎంఈఓ శ్రీనివాసరెడ్డికి శుక్రవారం దుద్దెడ హైస్కూల్లో అందజేశారు.

## పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక) హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏ డీ అశోక్ తెలిపారు. నిలిపి వేయబడిన ప్రాంతాలు: ఎల్లాపూర్, నాగారం, దేవన్నపేట, మల్లారెడ్డి పల్లి, ప్రాంతాల్లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న కారణాన వినియోగదారులు సహకరించగలరని కోరారు.



## భవన ప్రారంభోత్సవానికి తరలి రావాలి



కొండపాక, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ కోకాపేటలోని దొడ్డి కొమురయ్య కుర్మ ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవానికి కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని కొండపాక మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 14 శనివారం రోజున ప్రారంభించుకోనున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కురుమలు హాజరు కావాలని కోరారు. శుక్రవారం సిరిసినగండ్లలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన వివరాలు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న కురుమలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ భక్తుల పట్ల వివక్ష తగదు

ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు గిరిజ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 13తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదించకపోవడం తెలంగాణ భక్తుల పట్ల వివక్ష చూపినట్లే అవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు గిరిజ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లో విలేఖరులతో వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయాలను పద్ధతులను గత వైఎస్ఆర్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం టీటీడీ బోర్డు గత సంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. ఈ విషయమై తెలంగాణ మంత్రులు ప్రజాప్రతినిధులు గత సంవత్సర కాలంగా పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించు కోకపోవడం నరైనది కాదన్నారు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడును మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు కలిసి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను తెలంగాణ భక్తుల విఐపి దర్శనానికి అనుమతించాలని విన్నవించారు. టిటిడి బోర్డు చైర్మన్ ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించి నెల రోజులు దాటినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి సరైన నిర్ణయం తీసుకొని తెలంగాణలో ఉన్న నాలుగున్నర కోట్ల భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా చూడాలని వారు కోరారు.



# ప్రభుత్వ భూములు అన్యాక్రాంత%శీ% కాకుండా రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలి

-2021 లో వేసుకున్న గుడిసెలను సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు %ఐ% నర్సంపేట కార్యాలయంలో విశిష్ట సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత ఇమ్మడి బాబు మాట్లాడుతూ..నర్సంపేట లోని అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూముల గురించి నర్సంపేట లోని మాదన్నపేట రోడ్డు ఇరువైపుల సర్వేనెంబర్ 111 భూములు నర్సంపేట రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని మరి అదేవిధంగా నర్సంపేట ఎన్టీఆర్ నగర్ సర్వేనెంబర్ 111ప్రభుత్వ భూములలో 2021లో డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులు సుమారు 500 మంది గుడిసెలు వేయడం జరిగింది ఆ భూమి సర్వే చేసి గుడిసెలు వేసుకున్న దళితులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.....ఈ కార్యక్రమం లోరాష్ట్రం జగన్నాథం గణిపాక



అశోక్ అల్లం రాజక్క గండికోట సమ్మక్క ఎండి యాకూబ్ పాషా సామంతుల మౌనిక మిట్ట కడుపులో రజిత గొర్రె యాకయ్య ఇరుకుల శీను మచ్చ రామచంద్రు జింకల యాకయ్య మాటే నవీను ఆర్యం పైడి మొద్దు కోమల ఇద్దరబోయిన నర్సక్క మంద కమలమ్మ గొర్రె రాములు తదితరులు పాల్గొన్నారు.

## కోకో క్రీడాకారులకు ప్రశంస



కొండపాక, డిసెంబర్ 13,(తెలంగాణ పత్రిక):కొండపాక మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో కొండపాక బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు కోకో పోటీలలో రెండవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పిడి నర్ర భాస్కర్ రెడ్డిలు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను మరింత శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాలలో గందరగోళాలు..!

- ఎలాంటి నిబంధన లేకుండా ధాన్యం కొనాలంటూ నిరసనలు
- దొడ్డు ఒడ్లు కేంద్రంలో కొనుగోలు చెయ్యక దళారికి విక్రయాలు
- ప్రభుత్వ నిబంధనలను బేకాతలు చేస్తున్న అధికారులు
- రైతన్న రోడ్డు ఎక్కి ధాన్యం కొనుగోలు చేయాలంటూ అర్థనాదాలు
- మండల కేంద్రాలలో ధాన్యం విక్రయాలు అంతా గందరగోళమే
- సకాలంలో స్పందించని అగ్రికల్చర్ ఏవో
- ఆఫీసులకే పరిమితమై కేంద్రాలకు వెళ్ళని వైనం
- జిల్లాలో జాడలేని మోనిటరింగ్ అధికారులు
- ఆంధ్ర ధాన్యాన్ని తెలంగాణలో విక్రయాలు జరిపేందుకే నాటకమా !
- ఆంధ్ర ధాన్యం తెలంగాణ దళారి చేతుల్లో వేల సంఖ్యలో ధాన్యం బస్తాలా?
- విక్కరయాలు జరిపొందుకే వీధి నాటకమా!
- నారాయణపురం సొసైటీ నందు 51 ఏంక్వరి విచారణ జరగాల్సిందే ?



**అశ్వారావుపేట డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)**నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దళారి వ్యవస్థ తాండమాడుతుందని తేటతెలమవుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి నిబంధనలు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ కొందరు రైతులు రోడ్డుపై బేటాయించి ఆర్తనాధాలను చేస్తున్న ఘటనలు దర్శనమిస్తున్నాయి. మరో కేంద్రంలో దొడ్డు ఒడ్లును ప్రభుత్వ కేంద్రాలలో కొనుగోలు నిరాకరించడంతో కొందరు రైతులు చేసేదేమీ లేక ఆంధ్ర దళారి వ్యవస్థలను సంప్రదించి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు అమ్ముకుంటున్న దృశ్యాలు అందర్నీ కలవరపెడుతుంది. నియోజకవర్గంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అనేక సమస్యలు దర్శనమిస్తున్న స్పందించాల్సిన అధికార యంత్రాంగం జాడలేదని స్పష్టత కనిపిస్తుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మొనటరింగ్ అధికారులు సైతం నియోజకవర్గంలో సందర్శించిన దాఖలాలే లేవు. సకాలంలో అగ్రికల్చర్ అధికారులు సైతం స్పందన కరువైతుందని రైతన్న ఆందోళన చేస్తున్న సందర్భాలు మనకు కనిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం లోని నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) పరిధిలోని లోని మూడు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. నారాయణపురం, ఆసుపాక ,బచ్చు వారి గూడెం. (గుమ్మడవెల్లి) గ్రామాలలో ఏర్పాటు అధికారికంగా చేయడం జరిగింది. నారాయణపురం సొసైటీ నందు సుమారు 200 మంది నుండి 250 మంది రైతులు ఉండగా సొసైటీ నందు 2000మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నప్పటికీ సుమారు 1600 నుండి 2000 ఎకరాలు మేరకు వరి వ్యవసాయాన్ని కొనసాగిస్తుంటారు. ఇటువంటి సొసైటీ తరపున కేవలం మూడు ధాన్యం కొనుగోలు



కేంద్రాలను ఏర్పాటు చేయటం కొసమెరుపు. గురువారం మండల పరిధిలోని పదుల సంఖ్యలో రైతన్నలు రోడ్లపై రాష్ట్ర రోకో నిర్వహించటం ధాన్యం కొనుగోలు లో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని విక్రయాలు జరపాలని కొందరు అధికారులు అనేక కొర్రలు పెట్టి ధాన్యాన్ని విక్రయించడం లేదని ధాన్యాన్ని కేంద్రానికి తరలించి (మ్యాచింగ్) తేమశాతం వచ్చినప్పటికీ ఏదో ఒక వంకతో విక్రయాలను నిరాకరించడంతో చేసేదేమీ లేక రోడ్డుపై రావడం జరిగిందని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకి సైతం బోనస్ ను కల్పించి రైతులకు మేలు చేస్తుంటే సొసైటీలోని కొందరు కావాలని ధాన్యాన్ని విక్రయించడానికి నిరాకరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు పట్టా పుస్తకాలు లేకపోవడంతో పంట నమోదు కార్యక్రమం జరగలేదని. గతంలో రసీదులు పట్టించుకున్న వాటిపై అప్పట్లో ధాన్యం కొనుగోలు చేశారని ఇప్పుడు ప్రభుత్వం డిజిటల్ పట్టా పుస్తకాలను విడుదల చేయటం ఏజెన్సీ ప్రాంతంలో కొంత గిరిజనులకు భూమి హక్కు పత్రాలు లేవ్వని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సమయంలో రైతు యొక్క వివరాలలో భాగంగా భూమి హక్కు పత్రాలను సైతం అధికారులు కోరుతున్నారని దానివల్ల భూమి హక్కు పత్రాలు లేకపోవడంతో కొనుగోలును అధికారులు నిరాకరిస్తున్నారని తక్షణమే స్పందించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు కొనసాగించాలని రైతులు మీడియా ముఖంగా తెలిపారు. ఇది ఒక కోణం అయితే ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన గుమ్మడవెల్లి సమీపంలో ఉన్న మేడిపల్లి ఆంధ్రలో ఉండటం అక్కడనుండి నారాయణపురం బచ్చువారు గూడెం గుమ్మడవల్లి గ్రామానికి చెందిన కొందరు ఆంధ్ర నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ధాన్యాన్ని తక్కువ ధరలకు విక్రయాలు జరిపి అటువంటి ధాన్యాన్ని సొసైటీ నందు అమాయకు రైతుల పట్టా పుస్తకాలను చూపించి ధాన్యాన్ని విక్రయించే విధంగా చేసేందుకే కొందరు రైతులు కాని రైతులను



రోడ్లపై మురాయించే విధంగా కార్యరూపణ జరిపి ఇటువంటి సంఘటనకు మూల కారకులు అయ్యే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం .మరొక కేంద్రమైన అశ్వరావుపేట పట్టణంలోని ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) పరిధిలోని భద్రాచలం రోడ్డు నందు ప్రభుత్వ అధికారికంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దొడ్డు ఒడ్లను 100 కేజీలు కేవలం 2300 రూపాయల మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేయటం వాస్తవమే ! కానీ అట్టి కొనుగోలు కేంద్రం లో రైతులకు అనేక ఇబ్బందులు కలగటంతో వాతావరణానికి భయపడిన రైతన్నలు ఆంధ్ర దళారి వ్యవస్థలకు విక్రయాలు జరిపిస్తున్నారు. ఇటువంటి విక్రాయాలలో కేవలం 75 కేజీల దడ్డు ఒడ్లు 1600 రూపాయలకు విక్రయాలు జరిపిస్తూ రైతులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. గత వారం రోజుల నుండి ఇదే నడుస్తున్న సొసైటీ కేంద్రం అధికారులు మాత్రం ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం గమనరహం. నిజానికి ప్రభుత్వం నిబంధనలను కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ప్రభుత్వం అధికారులు కొనుగోలు చేయాల్సిందే ! అటువంటి సందర్భంలో దళారి వ్యవస్థ కేంద్రంలోకి చొచ్చుకొని వచ్చిన సందర్భం గాని ఉంటే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తప్ప వారిని ప్రోత్సహించే పరిస్థితి ఉండకూడదని జిల్లా కలెక్టర్ సైతం సొసైటీల సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వారు మాత్రం కలెక్టర్ ఆదేశాలను బేకాతర చేస్తూ ఆంధ్ర దళార వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆంధ్ర నుంచి వస్తున్న దళారి వ్యవస్థ పై నిగా పెట్టి ధాన్యం విక్రయాలను నిలుపుదల చేస్తే తెలంగాణ రైతులకు మేలు జరిగిందని అశ్వరావుపేట పట్టణం వాసులు కోరుకుంటున్నారు.ఇట్టి విషయంపై అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏవో చరవాణి ద్వారా ప్రయత్నించగా స్పందన కరువైంది

# పోడు పేరుతో అటవీని నరికివేత !

భారీ వృక్షాలను నరికి పోడు వ్యవసాయానికి నాంది ?
నట్టడివిలో వ్యవసాయం చేస్తున్న పట్టించుకోని వైనం !
సమాచారం ఇచ్చిన పట్టించుకోని ఫారెస్ట్ శాఖ
బడా బాబులకు అధికారులే సహకారాలా విమర్శలు
రోజురోజుకు తరిగిపోతున్న అటవీ భూములు
పైసలిస్తే చాలు పోడు భూమి సాగేనా !
భారీ వృక్షాలను సైతం నరికి
సొమ్ము చేసుకుంటున్న బాబులు
ఇప్పటికే వందల హెక్టార్లు పొడి సాగులోనే ?
అధికారులు ఉన్న చేసేది లేదని ధీమా వ్యక్తం
ఏజెన్సీలోని పోడు భూముల పై ప్రత్యేక కథనం

**అశ్వారావుపేట డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ ప్రభుత్వం అడవులను పరిరక్షించాలని అధికార యంత్రాంగానికి అన్ని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొందరు అధికారులు మాత్రం తమ సొలోభాల కోసం అడవులను నరికినస్తూ పోడు భూముల వ్యవసాయానికి దోహదపడుతున్నారు ఇటువంటి సందర్భంలో అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఇటువంటి సందర్భంలో అధికారులే పోడు భూముదారులకు అన్ని రకాల సహకారాలు అందించడం కొనసాగుతుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఖంభంపాడు, కావిడిగుడ్ల, కన్నాయిగూడెం, దురదపాడు, మావుళ్ళవారిగూడెం, వినాయకపురం. వంటి ప్రాంతాల్లో ఆరాకూరిగానే ఫారెస్ట్ భూములు కలిగి ఉన్నాయి ఇటువంటి భూములను గతంలో అన్యాక్రాంతం అవుతున్నాయని భూముల రక్షణ కోసం (ట్రంచ్) లోతైన గాడనీ భారీ జెసిపి వంటి యంత్రాలతో తొవ్వించినప్పటికీ కొందరు కబ్జా రాయుళ్లు అడవి మధ్యలోనే పోడు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు ఇటువంటి సందర్భంలో ఆయా ప్రదేశానికి సంబంధించిన ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమే దీనికి కారణం ఫారెస్ట్ అధికారులు పోటుదారుల నుండి భారీగా మూల్యాన్ని సేకరించటమే ప్రదానం గిరిజన గ్రామాల్లోని కొందరు బడాబాబులు అమాయక గిరిజనులతో అడవిని నరికించి వ్యవసాయనిక అనుకూలంగా మార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు ఇటువంటి దానికి కర్త క్రియ కర్మ అంతా అమాయక గిరిజనలే అలాగా ఒకటి రెండు సంవత్సరాలు కొనసాగించిన పిమట పోడు భూమిగా అవతారం ఎత్తించి పోడు పట్టాలకు అమాయక గిరిజనులను అధికారుల వద్దకు వెళ్లాలా రంగం సిద్ధం చేస్తుంటారు ఇలా రెండు మూడు సంవత్సరాలు





కొనసాగిన పిమట అటువంటి వాటిని విక్రయాలకు అనుగుణంగా మలుసుకుంటారు ఇప్పటికే మండలంలో ఉన్న వందలాది ఫారెస్ట్ భూములు మాయమైపోతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరట్టినట్లు వ్యవహారిస్తున్నారు రోజురోజుకు అడవి భూములు తరిగిపోతున్న పట్టించుకునే పరిస్థితి లేదని లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న ఫారెస్ట్ అధికారులు సైతం పోడు భూముల కబ్జారాయులకు సహకరిస్తూ వారు ఇస్తున్న ముడుపులకు దాసోహం పడి మౌనవహిస్తున్నారంటే అశ్వరావుపేట మండలంలోని ఏ స్థాయిలో అడవి భూములు కనుమరుగవుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు ఏది ఏమైనా అటవీ భూమిని నరికి వేస్తున్నారని అధికారులకు సమాచారం ఇస్తే సమాచార ఇచ్చిన వ్యక్తిపై అధికారులు సైతం కక్ష సాధింపులు మొదలు పెడుతున్నట్లు తేటతెల్లమవుతుంది ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారుల స్పందించి కనిమనగవుతున్న అటవీ భూములను పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని అడవులను రక్షిస్తే ఆక్సిజన్ వంటి ప్రాణవాయువును రక్షించుకోవచ్చు అని అడవుల నరికివేత వల్ల మానవులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని పట్టణవాసులు కోరుకుంటున్నారు

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



**కొండపాక, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**సమగ్ర శిక్షలో దశాబ్దంన్నర కాలంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం ముందు సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు జిల్లా అధ్యక్షులు చిట్యాల విజయేంద్రుడుతో కలిసి శుక్రవారం సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ లను రెగ్యులర్ చేయాలని కోరారు. శ్రమ దోపిడీకి గురవుతున్న ఉద్యోగులందరికీ వెంటనే ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పొన్నమల్ల సత్య కృష్ణ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సౌకర్యం కోసం ర్యాంపులు నిర్మించాలి

**నిర్మల్ జిల్లాప్రతినిధి-తెలంగాణ పత్రిక డిసెంబర్ 13:-** దివ్యాంగులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి నిర్మల్ జిల్లా కేంద్రంలో కొన్ని చోట్ల ర్యాంపులు లేవని శుక్రవారం సివిల్ జడ్జ్ రాధిక కి వినతి పత్రం అందజేశారు. అలాగే 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం ఈ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు జడ్జ్ సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి చేపిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, ఫసిఉద్దీన్ ఉన్నారు.



## స్వాములకు అన్నదానం చేయడం అభినందనీయం

- శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సేవలు మరింతగా కొనసాగించాలి
- నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి
- మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక ):**అయ్యప్ప, శివ, గోవిందా, భవాని మాతతో పాటు అన్ని మాలాధారణం స్వాములకు శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శబరి నగర్ శ్రీధర్మశాస్త్ర అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీధర్మశాస్త్ర సేవలను ముందుకు కొనసాగించాలని అన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆధ్యాత్మికత సేవతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కథలు అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వేంకట నారాయణ గౌడ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు గౌడ్, సుంకరి రమేష్, శ్రీధర్మ శాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, తోట నరసయ్య, వెంపటి పురుషోత్తం, మేరెడ్డి ప్రకాష్, గొట్టిపాటి శ్రీకాంత్, చికూరి కృష్ణ, మైలారపు శెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి పల్లవికి ఎమ్మెల్యే చేయూత

**చేర్యాల, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పట్టణ కేంద్రానికి చెందిన బక్క కనకరాజు కూతురు పల్లవి చదువు నిమిత్తం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒక ఏడాది ఫీజును చెల్లించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓ ప్రైవేట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న పల్లవి ఫీజును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డిలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్త్యాల నాగేశ్వరరావు, గదరాజు చందు, జితేందర్ రెడ్డి, రాళ్ల బండి చందు తదితరులు ఉన్నారు.



## కురుమ సంఘ భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

**చేర్యాల, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**హైదరాబాదులోని కోకాపేటలో శనివారం జరిగే దొడ్డి కుమరయ్య కురుమ సంఘ రాష్ట్ర భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా కురుమ సంఘ ప్రధాన కార్యదర్శి అందే నాని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉపముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయలతో, కురుమ సంఘ అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, బూరుగడ్డ పుష్ప నగేష్, క్యామ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ భవనాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి కురుమ సంఘ సభ్యులు



హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరు మల్లయ్య, ఎగుర్ల ఉపేందర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చెప్యాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన

### ఎంపీడీవో స్వరూప



**కొడిమ్యాల డిసెంబర్ 13.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో స్వరూప మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా బియ్యం కూరగాయలు శుభ్రంగా ఉన్నవి లేనివి చూడడం జరిగింది వంట సామాగ్రిని పరిశీలించడం జరిగింది వంట మనుషులు దుస్తులు శుభ్రంగా ఉన్నాయ లేదా చూసి కచ్చితంగా గోర్లు కత్తిరించుకొని శుభ్రమైన బట్టలతో వంట చేయవలసిందిగా చెప్పడం జరిగింది.పాఠశాల




పిల్లలతో కలిసి ఎంపీడీవో. స్వరూప మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. వంట వారికి వంటలు మరింత రుచికరంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు ఎంపీడీవో స్వరూప పాఠశాల సిబ్బంది ఉన్నారు

# పరకాల నియోజకవర్గాన్ని సమష్టిగా అభివృద్ధి చేద్దాం

**సోలార్ పవర్ ప్లాంట్ , డెయిరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి**

**పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**




వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు కృషి ఎంతో అవసరమని ఆయన అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డెయిరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు శిక్షణ నిమిత్తం ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కలెక్టర్లను కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుటకు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డెయిరీ ఫామ్ ఏర్పాటుకు దిశా నిర్దేశం చేయవలసిందిగా కలెక్టర్లను కోరారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లు పురమాయించాలని కలెక్టర్లను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరమని, ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డెయిరీ ఫాం అవసరముందని అందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగా కలెక్టర్లను కోరడమైనది. ఊకల్, సంగెం,కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డెయిరీ ని సంధర్శించడమైనదని, అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తున్నారని, తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నా రని అదే తరహా లో నియోజక వర్గం అభివృద్ధి కి కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు గానూ చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేయుటకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారిగా 500 మందిని ఎంపిక చేసి నివేదికలు సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ మండలాల వారిగా డెయిరీ అభివృద్ధికి, ఉపాధి అవకాశాలు పొందుటకు జిల్లాలో మిర్చి అనిమల్స్ నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ , వరంగల్, హనుమకొండ డిఆర్డివోలు కౌసల్యాదేవి, శ్రీను, ఎల్డిఎం రాజు, శ్రీనివాసులు, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ స్వామి,రెండు జిల్లాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో యువకుడు మృతి



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 13**హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఇందిరాల నాగరాజు అనే యువకుడు శుక్రవారం గుండె పోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు నాగరాజు కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాగరాజు గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆపీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్నాడు. గత నాలుగు రోజులుగా ఫీవర్ తో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు ఇంటి వద్దనే ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం సడెన్ గా గుండె నొప్పి రావడం తో కుంటుంబ సభ్యులు స్తానిక ప్రవైట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే నాగరాజు మృతి చెందాడు. మృతి పట్ల కుటుంబ సభ్యులు, హుజూర్ నగర్, గరిడేపల్లి మండల ఎంపిడిఓలు సరోజ, లావణ్య, కార్యాలయ సిబ్బంది, సీపీఎం, సీపీఐ నాయకులు, రజక సంఘం నాయకులు నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామము లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ధరఖాస్తు ల సర్వేను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వేయరు, పంచాయతీ కార్యదర్శి హేమలత సర్వే విషయం అడిగి తెలుసుకుని, రెండు గృహాలు సర్వే జరుగు విధానాన్ని పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్ ఎంపీడీవో జె ప్రవీణ్ కుమార్ ఎంపీ ఓకే కరుణాకర్ రెడ్డి, ఎమ్మార్వో చల్ల ప్రసాద్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వేలో తప్పిదాలకు తావివ్వొద్దు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

*- అర్హులకు లబ్ధి చేకూర్చాలి*
*- శిథిలావస్థలోని ఇళ్లలో ఉంటున్న వారి వివరాలనూ సేకరించాలి*
*- సర్వే చేపట్టే వార్డులకు సంబంధించిన దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారాన్ని అందించాలి*
*- అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం*



**చిన్నశంకరంపేట ప్రతినిధి డిసెంబర్ 13 తెలంగాణ పత్రిక:**ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పిదా లకు తావివ్వొద్దని, అర్హులకు లబ్ది చేకూరేలా యా ప్లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలో మాందాపూర్ గ్రామంలో కొన్నసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ వివరాల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 469 గ్రామపంచాయతీలలో



నాలుగు మున్సిపాలిటీలలోగల 75 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని మొదటి విడతగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, విడతల వారీగా ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. శిథిలావస్థకు చేరిన పురాతన ఇళ్లలో నివాసముంటున్న వారు కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు వస్తే వారి వివరాలను సైతం యాప్లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుని పూర్తి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురువుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతమంది వివరాలు సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని అప్లోడ్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు..సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దామోదర్, పంచాయతి కార్యదర్శి కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భయంతో కాదు ఇష్టంతో చదువుకోవాలి

**మోటివేషనల్ స్పీకర్ అనిల్ కుమార్**



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 13**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆదిశగా ప్రణాళికా బద్ధంగా చదివితే పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించవచ్చని మోటివేషనల్ స్పీకర్ చిట్టెంశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు, పోటీతత్వం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనీల్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉంటారని,కాబట్టి విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాన్ని దృష్టిలో ఉంచుకొని, లక్ష్యసాధన దిశగా శ్రద్ధగా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయవాణి, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, శేషగిరి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవాలయంలో ధనుర్మాస

# ఉత్సవాలు ప్రారంభించిన ఆలయ అర్చకులు




**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్13 తుంగతుర్తి** మండల కేంద్రంలో గల శ్రీ పట్టాభి సీతరామచంద్ర స్వామి వారి దేవస్థానములో శుక్రవారం రోజున ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ధనుర్మాస ప్రారంభోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్న ధనుర్మాస ఉత్సవాలు ఈ నెల 16న ప్రారంభమై జనవరి 13 శ్రీ గోదాకళ్యాణం తో ముగుస్తాయి గోదాదేవి అమ్మవారు రచించిన 30పాశురములను (పాటలను )రోజుకొక పాశురమును పఠిస్తు భజన సంకీర్తనలతో ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందా స్వాములు పూసపల్లి శ్రీనివాస్, ఎల్లబోయిన శ్రీకాంత్, నరేందర్, కాశి, మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరాలయంలో కన్నుల పండుగగా అంకురార్పణ

**-ఎల్లారెడ్డిపేట మండలం**



**(తెలంగాణ పత్రిక )డిసెంబర్ 13**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పురాతన ఈశ్వరాలయంలో శుక్రవారం కన్నుల పండుగ గా అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాచర్ల హనుమాన్ల శర్మ, వైదిక నిర్వహణ బ్రహ్మశ్రీ వేలేటి పనింద్ర శర్మ రాచర్ల దాయనంద్ శర్మ ల ఆధ్వర్యంలో నిర్వహించారు,వేద పటణం గణపతి పూజ పుణ్యాహవచనం పంచగవ్యప్రాశన యతీలభ్య ప్రాసన దీక్షాదరణ నవగ్రహ యోగిని వాస్తు క్షేత్రపాలక సర్వతో భద్ర మంటపారాధన అగ్ని ప్రతిష్ట అవహిత దేవతా హవనం నీరాజనం కార్యక్రమాలు జరిగాయి సాయంత్రం ప్రదోషకాలపూజ మూల మంత్ర హవనం జలాదివాసం రాజోపచారాలు మంగళహారతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుకోటికి ఆలయ అర్చకులు రాచర్ల హనుమాన్ల శర్మ తీర్థ ప్రసాద వితరణ చేశారు, ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 4:10 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, ఉదయం 8 50 నిమిషములకు ధ్వజస్తంభ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట మహోత్సవం జరుపబడును, ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన అల్లం రాజం సులోచన దంపతులు తమ స్వంత ఖర్చులతో ఆలయంలోని బోరుబావికి మోటర్ అందజేశారు వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి శ్రీనివాసు గుప్తా బొమ్మ కంటి రవీందర్ గుప్తా , నంది కిషన్, బోమ్మకంటి రాజయ్య గుప్తా గంప నాగేంద్రం గుప్తా, శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం జితేందర్ , సనుగుల ఈశ్వర్,శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారి పెల్లి రాంరెడ్డి, రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుండాడి వెంకట్రెడ్డి బండారి బాల్ రెడ్డి, భచ్చు పెద్ద మల్లేశం గుప్తా పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, రావుల ముత్యం రెడ్డి బొందుగుల మార్కండేయ గుప్తా గాజుల దాసు పబ్బా శేఖరం గుప్తా,నవ్వోత్ రాము గుప్తా, తోట బాలయ్య గుప్తా, దీటీ నర్సయ్య శంకర్ ,గోదా గోష్టి మహిళా భక్త బృందం తదితరులు పాల్గొని ఈశ్వర స్వామి కృపకు పాత్రులయ్యారు,

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- డిటిఎఫ్ ఉపాధ్యాయ ప్రతినిధుల డిమాండ్**




**మద్దూరు, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. డిటిఎఫ్ సభ్యత్వం నిర్వహణలో భాగంగా శుక్రవారం మద్దూరు మండలంలో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, 317 జీవోను పూర్తిగా సమీక్షించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన డిఏలను, పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య , బాకి చంద్రభాను, మండల బాధ్యులు రాములు, నర్సింహులు, మల్లేశం, సంపత్, రాజశేఖర్, శిరీష, కవిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహనీయుల చిత్రపటాలను రోడ్ పై పడేసిన వాళ్లపై

**- చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్**



**కొడిమ్యాల డిసెంబర్ 13. (తెలంగాణ పత్రిక)**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో నుండి పూడూరు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్ పక్కన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటం మరియు స్వాతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ మరియు ఇతర మహనీయుల చిత్రపటాలను రోడ్ పక్కన పడి ఉండటాన్ని గమనించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి పరిచిలించి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన అనంతం వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను అవమానించే విధంగా వారి చిత్రపటాలను రోడ్ పక్కన పడేసిన వాళ్ళను కఠినంగా శిక్షించి ఈలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి నరేష్ మండల అధికార ప్రతినిధి బెక్కం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి, దుబ్బాక వరుణ్ రాజ్, మండల ఉపాధ్యక్షుడు జిల్లెల వంశి,కార్యదర్శి,మ్యక రఘుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో రజకుడు మృతి

**-బట్టలు ఇస్త్రీ చేస్తూ షాపు లోనే మృతి చెందిన వైనం.**



**గొల్లపల్లి లో విషాదం.ఎల్లారెడ్డిపేట మండలం (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 13** ఎల్లారెడ్డిపేట మండలంలోని శుక్రవారం రోజున రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన రజకుడు పెద్దూరి మల్లయ్య బట్టలు ఇస్త్రీ చేస్తూనే గుండె పోటు కు గురి అయి షాపులోనే పడి మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. పెద్దూరు మల్లయ్య రజకవృత్తి చేసుకుంటూ,బట్టలు ఇస్త్రీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన వృత్తి పని అయిన బట్టలు ఇస్త్రీ చేస్తూ గుండెపోటుకు గురయ్యాడు. షాపుకొనే పడి ఉన్నాడటాన్ని గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మల్లయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు మల్లయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మల్లయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బంధువులు, గ్రామస్థులు కోరారు.

# ఎస్సీ,ఎస్టీ లకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామిలపై అసెంబ్లీలో చర్చించాలి

**- దుబ్బాక ఎమ్మెల్యే కు డిబిఎఫ్ వినతి**

**దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్13(తెలంగాణ పత్రిక):**కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ,ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని అసెంబ్లీ లో చర్చించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లకు దళిత బహుజన ఫ్రంట్ విన్న వించినది.దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం ధర్మారంలో శుక్రవారం కలిసి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అధికారం లోకి రాగానే ఎన్నికల హామీలను విస్మరించినదన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజెస్తామనె హామి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. బడ్జెట్లో మొక్కుబడిగా నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు .ఎస్సీల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని హామిని సైతం మరిచారన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హామి పట్టించుకొవడం లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చేయడం లేదన్నారు.గతంలో ని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయడం లేదని తెలిపారు.ఉపాధి హామి కార్మికులకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయ పథకం కార్యరూపం దాల్చలేదని,కౌలు రైతులకు రైతు భరోసా అమలు కావడం లేదని అందోళన వ్యక్తం చేశారు.అంబేద్కర్ విదేశి విద్యానిధి కి నిధులు ఇవ్వడం లేదనిగరుకులాలు,సంక్షేమ హస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహార అందించకపొవడంతో కలుషిత ఆహారం వల్ల ఆసుపత్రుల పాలై మరణిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం సైతం వికటిస్తు విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. పేదలకు భూపంపిణి ని అటకెక్కించారన్నారు.దాడులకు గురవుతున్నఎస్సీ,ఎస్టీ అట్రాసిటి బాధితులకు తక్షణ సహాయం, నష్టపరిహారం అందించడం లేదు.పునరావాసం కల్పించడంలేదని. 41 సిఆర్పిసి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో దాడులు మరింత పెరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టి ల పై దాడులను సమిక్షించి ఆరికట్టెందుకు ఎస్సీ,ఎస్టి అట్రాసిటి చట్టం ప్రకారం సంవత్సరంలో రెండుసార్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సిన హైపవర్ కమిటి



సమావేశం జరగలేదన్నారు.ఎస్సీ,ఎస్టీ ఎస్డిఎఫ్ చట్టం ప్రకారం నిధుల కేటాయింపు లు జరగడం లేదని, చట్టం అమలు కావడం లేదన్నారు.దళితులసంక్షేమం,అభివృద్ధి రక్షణలు సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కొరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని శంకర్ తెలిపారుఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, నాయకులు పి.కిరణ్, ఆస యాదగిరి, ప్రభాకర్, ఉప్పలయ్య, కిషన్, మహెష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులతో ఇసుక మోత



**చేర్యాల, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాలలో విద్యార్థులతో పనులు చేయిస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా చేస్తున్న ఘటన మండలంలోని వేచరేణి గ్రామ పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పాఠశాలలో నిర్మాణ పనుల కోసం తీసుకువచ్చిన ఇసుక డంపును కూలీలతో మోయించాల్సినది పోయి పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులతో మోయిస్తూ వారి విలువైన సమయాన్ని వృధా చేస్తూ వారిని కూలీలుగా తయారు చేస్తున్న ఘటన పలువురిని కలచివేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారో పనులకి బానిసలుగా తయారు చేస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ వార్త చూసి సంభందిత అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు సర్వే కార్యక్రమం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి**

**- పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు**

**ముస్తాబాద్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండలంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు సర్వే చేపడుతున్నట్లు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలనలో ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం 1680 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి ఇండ్ల మంజూరు కోసం అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ,నాయకులు సైతం దరఖాస్తులు చేసుకున్న వారి వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించారు. అనంతరం అధికారులు ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారమే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి తప్పకుండా ఇల్ల నిర్మాణాలు చేపడుతామని వెల్లడించారు. తమ ఇంటికి వస్తున్న అధికారులకు దరఖాస్తు



చేసుకున్నవారు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, తాళ్ల విజయ్ కుమార్, రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, మిడిదొడ్డి భాను గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ తదితరు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి కి బయలు దేరిన మహిళల అరెస్ట్

**- మహిళాసంఘం ఆర్పీలను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలింపు..**

**హుజురాబాద్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను శుక్రవారం ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన జమ్మికుంట పోలీసులు, వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు, మహిళా సంఘాల ఆర్ పి లు సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరు సమయంలో జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళా సంఘాల ఆర్పీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు, అనంతరం సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు, ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీలు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీచాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు




కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత, అభేదాభాను, కే విజయలక్ష్మి, కే లత, ఎండి అర్షియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవిలతో 30 మంది మహిళా ఆర్పీలు పాల్గొన్నారు...

# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: తెలంగాణ పత్రిక:**జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం నందు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు అందరికీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎం నగేష్ హాజరై జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 17వ తేదీన ప్రారంభించే జిల్లా స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను ఉద్దేశించి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా క్రీడాకారులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులందరూ ఈనెల




17 తేదీన ఉదయం 8:00 గంటలకల్లా హాజరయ్యే విధంగా చూడాలని అన్ని మండలాల ఎంపీడీవోలను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణానికి ఉదయం 7:00 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, పిడి లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ని గెలిపిస్తే కార్మికులకు మంచి భవిష్యత్తు

**చేర్యాల, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ జలమండలి కాంగర్ యూనియన్ ను గెలిపిస్తే జలమండలి కార్మికులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డి చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు. శుక్రవారం హైదరాబాదులోని ఎస్సార్ నగర్ జలమండలి కార్యాలయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగార్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల ఆత్మీయ సమ్మేళనం జరుగగా ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాంగార్ యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా, హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యలను గత ప్రభుత్వం తుంగలో తొక్కి మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు ఉన్న ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోని న్యాయం చేశాయని గుర్తు చేశారు. కార్మికుల పక్షాన నిలబడే ఐఎన్టియుసి అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజారెడ్డి మాట్లాడుతూ ఐఎన్టియుసి నేతగా ప్రభుత్వానికి జలమండలి కార్మికులకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సహకారముతో పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని ఈ విషయంలో



తనను నమ్మి ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మేళనంలో నాయకులు భూమయ్య, రామరాజు, సీత్యా, రమణారెడ్డి, ప్రసాద్, గణేష్ రావు, జంగారెడ్డి, బిల్డర్ శ్రీనివాస్, రఘునాథ్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో

# గెలుపు కోసం అందరూ కృషి చేయాలి..

**- బిజెపి మండల అధ్యక్షులు ఘంటా అశోక్..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 13)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వి సుభాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి పాల్గొని సంస్థ గత ఎన్నికలు పార్టీ ఆదేశాల మేరకు పూర్తి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధికంగా గెలుపొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మల్లారెడ్డి సంతోష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి పత్తి స్వామి



రాజుగౌడ్ రమేష్ రాజిరెడ్డి సర్వోత్తమ్ నాగరాజు రవీందర్ సత్యనారాయణ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## 17న సిద్దిపేట మిని స్టేడియం గ్రౌండ్ లో

# జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర స్థాయి 50వ జూనియర్ కబడ్డీ పోటీలు జనగాం జిల్లాలో ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు జరిగే పోటీలకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు ఈ నెల 17వ తేదీన సిద్దిపేటలోని మిని స్టేడియం గ్రౌండ్ లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్ లు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎంపికలలో పాల్గొనే ఆసక్తి గల సిద్దిపేట జిల్లా కబడ్డీ క్రిడాకారులు బాలురు, బాలికలు 20 సంవత్సరాల లోపు 12/01/2005 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. బాలురు 70కిలోల బరువు, బాలికలు 65కిలోల లోపు ఉండాలన్నారు. వారు ఆదార్



కార్డు, బోనాఫైడ్, పదవి తరగతి మెమోతో హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీకాంత్ 95508 47409, సంపత్ 99599 33472 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభకు

# హాజరైన డా%శ్రీశ్రీ% తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్

**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్13** తుంగతుర్తి నియోజకవర్గం:తుంగతుర్తి మండలంమండల పరిధిలోని తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ దశదిన కర్మకు హాజరై, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డా%శ్రీశ్రీ% తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ గారు తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టిసెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, మండల అధ్యక్షులు అంబటి రాములు, జిల్లా నాయకులు ప్రసన్న కుమార్, మొగలి ప్రసాద్,పూర్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు...



# ఇందిరమ్మ పాలనలో పేద ప్రజలకు అండగా,రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం

**నర్సంపేట డిసెంబర్13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు 16వ వార్డుకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల యొక్క లబ్ధిదారుల సర్వే చేయుటకై నర్సంపేట నగర పంచాయతీ అధికారులు మరియు వార్డ్ ఆఫీసర్ సదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 16 వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాస్ అధ్యక్షతన సర్వే చేయడం జరిగింది.ఇందులో భాగంగా 16 వ వార్డు శ్రీమతి శ్రీ బాణాల ప్రసన్న శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గండి గిరిధర్ మరియు కంజర్ల అనూష, పెండ్యాల అన్నపూర్ణ,



పెండ్యాల కుమారస్వామి, పోగుల ప్రవీణ్, అనపర్తి సతీష్, బరిగేల సురేష్, పెండ్యాల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన మెదక్ ఆర్డీఓ రమాదేవి

మెదక్ పట్టణంలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను మెదక్ ఆర్డిఓ రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున మెదక్ లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయడంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలైన 1 గీతా హైస్కూల్ మోంబోజిపల్లి 2 ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ఎమ్డికె 3 గీతా జెఆర్ కళాశాల ఎండికె 4 సిద్ధార్థ్ జూనియర్ని తనిఖీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# క్రిస్మస్ సందర్భంగా దుప్పట్ల పంపిణీ

**చేర్యాల, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక):**చేర్యాల ఇండియా మిషన్ కాంపౌండ్ లో క్రిస్మస్ సందర్భంగా సంఘ సేవకులు బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 20 గ్రామాల నుండి వచ్చిన 40 మంది నాయకులకు, పాస్టర్లకు దుప్పట్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వారికి ప్రేమగా విందు ఏర్పాటు చేశారు.



## తుమ్మలని కలసిన యూత్ ప్రెసిడెంట్ వేముల నరేష్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):నూతన మండలంలో కాంగ్రెస్ పార్టీ తొలి యూత్ మండల అధ్యక్షులు వేముల నరేష్ బాబు ఎన్నిక కావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆయన స్వగృహంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారే నారాయణ అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి మండల అభివృద్ధికి సహకరించి అభివృద్ధి చేయాలని కోరారు. యూత్ కోసం నరేష్ పని చేసి యూత్ లోకి కాంగ్రెస్ పార్టీని తీసుకుపోయి భావితరాలకు ఒక ఆదర్శ నాయికుడు గా నిలవాలని వేముల నరేష్ కి సూచించారు. మండల పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, నేరెళ్ల లాలయ్య తధితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు వ్యక్తి మృతి...



నూగురు వెంకటాపురం డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని తానిపర్తి గ్రామానికి చెందిన దుర్గం సోమేశ్వరరావు తండ్రి రాంబాబు వయసు (36)సంవత్సరాలు,వృత్తి వ్యవసాయం, కులం ఎస్సి నేతకాని అను వ్యక్తి వ్యవసాయ పని చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. అంతలోనే అతని మృత్యువు వెంటాడిందని కుటుంబ సభ్యులు శోక సంద్రంలో ఉన్నారు. స్థానిక వివరాలు ప్రకారం దుర్గం సోమేశ్వరరావు తన మిర్చి తోటలో కలుపు తీస్తుండగా విష పూరితమైన పాముకాటు వేయడంతో మృత్యువాత పడ్డాడు. పక్క చేను వారు గమనించి అంబులెన్స్ సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విష మించడంతో ములుగు ఏరియా ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందారు. దుర్గం సోమేశ్వర్రావు తండ్రి రాంబాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యం



శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 13 తెలంగాణ పత్రిక.. కిరాణా షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం. మదనపల్లి గ్రామానికి చెందిన బండారి శ్రావణి (19) గురువారం నాడు సాయంత్రం కిరాణా షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టూ ప్రక్కలా ప్రాంతాలలో వెతికిన , బంధువులను సంప్రదించిన ఆచూకీ లభించక పోవడంతో పోలీస్ స్టేషన్ను ఆశ్రయించినట్లు తెలిపారు. గతంలో 2 నెలల క్రితం శ్రావణి ఆదే గ్రామానికి చెందిన యువకుడితో మాట్లాడుతుండేదని కూటింబికులు ఆమెను మందలించి నట్లు తెలిపారు. ఇప్పుడు ఆ యువకుడిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలియజేసిన విగ్రహ డెవలప్ మెంట్ జేఏసీ

తెలంగాణ పత్రిక..వేములవాడ డిసెంబర్ 13 : వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్ మెంట్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పట్టణంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవల కాలంలో చేస్తున్న అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంబేద్కర్ విగ్రహ డెవలప్ మెంట్ జేఏసీ విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ చౌరస్తాలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపిన విగ్రహ డెవలప్ మెంట్ జేఏసీ సభ్యులు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, గుండా థామస్, సంటి అంజిబాబు, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, పిట్టల సతీష్, గుర్రం అశోక్, బత్తుల కమలాకర్, సిరిగిరి శ్రీకాంత్ చర్ల బాలు, జింక శ్రీనివాస్, చర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 19 ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

### గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక మెజారిటీతో గెలిపించుకున్నారని ఎన్నికల హామీగా రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ రెండో విడత గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వమే విస్మరించిందని ఈ ప్రభుత్వాన్ని గెలిపిస్తే దొందూ దదే అన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండో విడత గొర్రెల పంపిణీగా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి చేయడానికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల కాపర్లు గొల్ల కురుమలు డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, జిఎంపిఎస్ నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, గజ్జి యాకయ్య, బొమ్మసాని అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు

### -ఎస్సీ వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు ఎమ్మార్పీఎస్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబరు 13:కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య.మాదిగ డిమాండ్ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలి,వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయకూడదు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం 12 లక్షల రూపాయలు అమలు చేయాలి,ఇందిరమ్మ ఇండ్లు పేరున ఇస్తున్న ఇండ్లను అర్హులైన న నీరు పేదలకు లబ్ధిదారులకి ఇవ్వాలని,ఈ రాష్ట్రంలో డప్పుకు చెప్పుకు పింఛన్ వృత్తిదారులకు 6000 రూపాయలు ఇవ్వాలని,ఆ సైడ్ మెంట్ భూములను పట్టలుగా మార్చి ఇవ్వగలరు,భూమి లేని నిరుపేదలకు గుర్తించి భూ పంపిణీ చేయగలరు,పోడు భూములు ఎస్టీల కె కాకుండా ఎస్సి లకు కూడా వర్తించే విధంగా చేయాలి,నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి,ప్రైవేట్ రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి,అన్ని రంగంలో మాదిగలకు సాధికారత కల్పించాలి. ఎస్సీ వర్గీకరణ తో మాదిగ మాదిగ59 ఉప కులాలు అందరికీ న్యాయం జరుగుతుందని కోరుకుంటూ ఈ అసెంబ్లీ సమావేశంలో చట్టబద్ధత కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ కల నెరవేర్చాలని కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ పక్షాన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశీరాం మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ్ మాదిగ నిజంసాగర్ మండల అధ్యక్షులు పరవయ్య మాదిగ పిట్లం మండల అధ్యక్షులు మైపాల్ మాదిగ పెద్ద కోడప్ప గల్. మండల అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ జుక్కల్ మండలాధ్యక్షులు మారుతి మరియు మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మట్టిరోడ్డు అన్నదే లేకుండా సిసి రోడ్లు నిర్మాణం

### 10లక్షల రూ... వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి



తెలంగాణ పత్రిక,వేములపల్లి డిసెంబర్ 13:నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లను నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టఫలమే కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. వచ్చే నెల నుంచి ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ మెరుగు జాని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సందీప్ నాయుడు సీనియర్ జర్నలిస్ట్ వంగాల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు పెరుమళ్ళనగేష్,జోజి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోల మల్లయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపట్ల కోటయ్య ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు కోల సైదులు కొడదల శంకర్,ఏఈ బిందు ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం



### - ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య

వరంగల్ జిల్లా 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి):మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన మహిళ సాధికారత కేంద్రం మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఆడపిల్లలకు సంపూర్ణ సాధికారతను ఇవ్వండి, సమాన అధికారాలు మరియు అవకాశాలు ఇవ్వండి, ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదాలతో కూడిన సమావేశం బాలికలు, బాలురు సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలంలో, తెలిసి తెలియని వయసులో అమ్మాయిలు, అబ్బాయిలు చెడు అలవాట్లకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. చిన్న వయసులో ఒకరికి ఒకరు ఆకర్షణకు గురై, డ్రగ్స్ కు అలవాటై తల్లి దండ్రులకు ఎదురు తిరుగుతూ వారి ఆశయాలను, కోరికలను నాశనం చేస్తున్నారని వివరించారు. డి హెచ్ ఈ డబ్ల్యూ డి ఎం సి. ఎం మహేశ్వరి మా ట్లాడుతూ నేటి పిల్లలు కౌమర దశ రాగానే వారిలో కొన్ని శారీరక, మానసిక మార్పులు రావడం వల్ల, తెలిసి తెలియని పరిస్థితుల్లో ఒకరికి ఒకరు ఆకర్శితులై బాల్య వివాహాలు చేసుకోవడానికి తల్లిదండ్రులను సహితం లెక్క చేయక వారి బావి జీవితాన్ని కోల్పోతున్నారని, కొందరు అబ్బాయిలు మైనారిటీ తీరని అమ్మాయిలని వేదిస్తు బెదిరిస్తున్నారని, అలాంటి వారిపై ఫోక్సో చట్టం ఉపయోగుంచి ఇరవై సంవత్సరాలు జైలుకు పంపిస్తారని, మీ జీవితాలు నాశనం చేసుకోకూడదని వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ అరుణ మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం కోసం బృణహత్యల నివారణ, అమ్మాయిలు, అబ్బాయిలు చదువులో సమానం అన్న భావన తల్లిదండ్రుల్లో కల్పించడం, ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతను , బాల్యవివాహలను నిరోదించడం పై వివరించారు. డ్రగ్స్ మొబైలైజేషన్ పరివర్తన గూర్చి కోర్డినేటర్ బిక్షపతి మాట్లాడుతూ చిన్నాపెద్దా తేడా లేకుండా డ్రగ్స్ వాడడం వల్ల పిల్లలు వావి వరసలు మరిచి చెడుగా ప్రవర్తిస్తున్నారని, మత్తుకు బానిసలై సమాజంలో చీడ పురుగులుగా తయారై ఎందుకు గొరకాకుండా పోతున్నారని వివరించారు. ఫైనాన్సియల్ లిటరసి మోబలైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ లు అధికంగా వాడడం వల్ల సైబర్ నేరస్థుల వలలో పడి డబ్బులు కోల్పోతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాకస్వామి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి): వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన' ఇందిరమ్మ ఇండ్ల'పై జరిగిన సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ తప్పని సరిగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం నిర్వహించాలి



శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13,తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు సంబంధించి సర్వేయర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్లు ఆప్ ద్వారా చేయవలసిన సర్వేకు సంబంధించి శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయం నందు ట్రైనింగ్ సెషన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని , మండల పంచాయతీ అధికారి ఉషా కిరణ్, పాల్గొన్నారు..

## మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

### .. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా డిమాండ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 13, తెలంగాణ పత్రిక..జల్ పల్లి ఫామ్ హౌస్ వద్ద సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టు రంజిత్ పై చేసిన దాడికి నిరసనగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు రాజేంద్రనగర్ సర్కిల్ పిల్లర్ నెంబర్ 143 నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోకు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని, గాయపడ్డ జర్నలిస్టులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## క్రీడల పై చిన్ననాటి నుంచే విద్యార్థులు దృష్టి సారించాలి : కౌన్సిలర్ జాంగిర్ ఖాన్..

రాజేంద్రనగర్, డిసెంబర్ 13,తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మండలంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడల పోటీలో భాగంగా పురపాలక కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడల్లో భాగంగా పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో క్రీడాకారినిలకు 100 టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల పై చిన్ననాటి నుంచే విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. క్రీడల వల్ల దేశ ప్రతిష్ట ఇనుమడిస్తుందని తెలిపారు. క్రీడాకారులకు టీ షర్టు కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ అందజేయడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు వాళ్లలో ఒక పట్టుదలను ఒక సంతోషాన్ని కలిగిస్తాయని తెలిపారు. కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయాలని క్రీడల ద్వారా దేశ ప్రతిష్ట దేశ ఔన్నత్యం పెంపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల షాపులోకి దూరిన పాము



వేములవాడ డిసెంబర్ 13 తెలంగాణ దినపత్రిక ప్రజల సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ పండ్ల దుకాణంలో పాము కలకలం సృష్టించింది. పండ్ల దుకాణ సముదాయంలోకి పాము దూరడంతో వ్యాపారులతో పాటు స్థానికులు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే పాములు పట్టే వ్యక్తికి సమాచారం అందించారు. పాములు పట్టే వ్యక్తి సంఘటన స్థలానికి చేరుకొని చాకచక్యంగా ఎవరికి ఇబ్బందులు కలగకుండా, సురక్షితంగా పామును పట్టుకుని నిర్మానుష్యమైన ప్రదేశంలో వదిలేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు

## రాజన్న సన్నిధిలో ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు: అర్చకులు శరత్ శర్మ



వేములవాడ, డిసెంబర్ 13 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో గీతా జయంతి ఉత్సవాలు గురువారం ముగిసాయి.రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకులు చంద్రగిరి శరత్ శర్మ మాట్లాడుతూ.. రాజన్న సన్నిధానంలో ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో దశమి, ఏకాదశి, ద్వాదశి నేపథ్యంలో మూడు రోజులపాటు గీతా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు. గురువారం ద్వాదశ నేపథ్యంలో పూర్ణహుతి పూజా కార్యక్రమంతో ఉత్సవాలు ముగింపు పలికినట్లు తెలిపారు.

## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ధర్మసాగర్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ 2 రోజుల రిలే నిరాహారదీక్షలు భాగంగా 2వ రోజు రిలే నిరాహార దీక్ష విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు అనే ముఖ్యమైన ఐదు అంశాలను ప్రభుత్వం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తూ నిర్వహించడం జరిగింది ఈ రిలే నిరాహార దీక్షను పోల రమేష్ గౌడ్, గంధమాల సాంబరాజు , రావుల వేణు మహేందర్ రెడ్డి (అడ్వకేట్), రంజిత్ మాజీ ఉపసర్పంచ్ ప్రారంభించడం జరిగింది . ఈ దీక్షలో జిల్లా కోశాధికారి కొట్టే ఏషోబు, మాదాసి కుమార స్వామి, కొట్టే ప్రవీణ్ కుమార్, కొట్టే బిక్షపతి, ఎడ్ల రాజు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా జరగాలి

### - ఇల్లు లేని నిరుపేదలు లబ్ధి పొందాలి ఎంపీడీవో జయరాం నాయక్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 14 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలంలో కాకర్ల పహాడ్ దాపరతపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న సర్వేను మండల ఎంపీడీవో జయరాం నాయక్ మరియు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సర్వే తీరును పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు,చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని.క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. నమో బుపేట మండలంలో ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోందని నవాబుపేట మండల ఎంపీడీవో జయరాం నాయక్ డి వై ఈ ఈ హౌసింగ్ నరసింహ పర్యవేక్షించారు. అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సూచించారు.

# జనం కోసం బలమైన అడుగులు...

- హుజూరాబాద్‌లో సమస్యలపై 'సబ్బని' గళం
- పరిష్కారానికి తనవంతుగా వెంకట్ కృషి
- నియోజకవర్గ పరిధిలో నిత్యం చర్చనీయాంశంగా సామాజికవేత్త
- అభివృద్ధికి సలహాలు, సూచనలివ్వడంతో పాటు తనవంతు ప్రయత్నాలు
- చాపకింద నీరులా నియోజకవర్గంలో ప్రజలతో నెట్‌వర్క్ విస్తరణ
- విద్య, వైద్యం, ఉపాధి కల్పనతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న వెంకట్
- పొలిటికల్ 'గేమ్ చేంజర్'గా నిలుస్తారని వెంకట్ అనుయాయుల ధీమా



హుజురాబాద్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక) "చూసే వాడికి నేను పేర్చే ఒక్కొ ఇటుక మాత్రమే కనపడుతుందేమో.. కానీ, ఏదో ఒక రోజు దూరం నుంచి చూస్తాడు.. గోడ కనపడుతుంది.. సాలిడ్ గోడ.. బుల్డోజర్లు వచ్చినా సరే టచ్ చేయలేవు" అని ఓ సినీహీరో తన కెరీర్‌ను మలుచుకుంటున్న క్రమం గురించి చెప్పారు. జీవితంలో తమ లక్ష్యాన్ని సాధించాలనుకునే వారిని ఇన్‌స్పైర్ చేసే విధంగా ఆ మాటలు ఉన్నాయి. బహుశా ఈ వాక్యాలు..హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తూ..విద్య, వైద్యం, ఉపాధి కల్పనతో పాటు యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్‌కు సైతం సరిపోతాయని చెప్పొచ్చు. తన వద్దకు వచ్చిన జనం శ్రేయస్సు కోసం తన శక్తి మేరకు కృషి చేస్తూ.. నిత్యం ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తున్న ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ భవిష్యత్తులో నియోజకవర్గ రాజకీయాల్లో పొలిటికల్ 'గేమ్ చేంజర్'గా నిలుస్తారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### నియోజకవర్గంలో నెట్‌వర్క్ విస్తరణ...

సేవాకార్యక్రమాలతో ఉత్తరతెలంగాణ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగిన వెంకట్..హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లోనూ ఇంకా పూర్తిస్థాయిలో నెట్‌వర్క్ విస్తరణకు అడుగులు వేస్తున్నారు. యువవాదిగా పేరుగాంచిన వెంకట్‌కు యువతే బలం, బలగంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొనేందుకు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపులను క్రియేట్ చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలన్నింటినీ ఆకళింపు చేసుకుని పరిష్కారానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు తాను 'పిలుపు' దూరంలోనే అందుబాటులో ఉంటాననే సంకేతాలను సబ్బని వెంకట్ బలంగా ప్రజలకు పంపుతున్నారు.

### జనంలో ఒకడిగా ఉంటూ..

ఆపదలో ఉన్న వారికి అవసరమైన రక్తాన్ని అందజేయడానికి సోషల్ మీడియా వేదికగా ఒక మెసేజ్ ద్వారా స్పందిస్తూ.. తన నెట్‌వర్క్ ద్వారా అండగా నిలుస్తున్న వెంకట్ తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ నియోజకవర్గ పరిధి జనంలో ఒకడిగా ఉంటూ..వారి సమస్యల పరిష్కారం కోసం తానున్నాని మాటల్లో చెప్పడమే కాకుండా చేతల్లోనూ చేసి చూపిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి వినతి పత్రాలు అందిస్తుండటంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, నేతలు వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నలను సైతం సబ్బని వెంకట్ సంధిస్తున్నారు. ఫలితంగా హుజూరాబాద్ పొలిటికల్ సర్కిల్స్‌లో సామాజికవేత్త వెంకట్ టాపిక్ చర్చనీయాంశంగా ఉంటోంది.

### అజాతశత్రువుగా ఉంటూ..

సబ్బని వెంకట్‌కు దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లోనూ సన్నిహితులుండటం విశేషం. అందరికీ 'అజాతశత్రువు'గా ఉంటూ తనదైన విలక్షణ శైలిలో పదునైన వ్యూహంతో.. ఇప్పటి నుంచే హుజూరాబాద్ రాజకీయాల్లో తనదైన మార్క్ వేసుకుని 'లీడర్'గా రాణించేలా వెంకట్ ప్రయత్నిస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా నడుస్తోంది. ఇందుకు హుజూరాబాద్ పాలిటిక్స్‌ను ఆయన నిశితంగా గమనిస్తూ వేస్తున్న అడుగులే కారణం కావచ్చు. సంప్రదాయ రాజకీయనేతలకు భిన్నంగా జననాడిని పసిగడుతూ.. వారి అభివృద్ధి, శ్రేయస్సు ధ్యేయంగా వెంకట్ ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్.. యువవాదిగా తన పలుకుబడిని యువత కోసం వారికి ఉద్యోగాలు కల్పించడంలో తనకు తోచినంతలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాంటి పదవి లేకున్నా జనం కోసం పరితపిస్తున్న తీరును గమనిస్తే..తప్పకుండా నాయకుడైతే ప్రజల శ్రేయస్సు కోసం ఇంకా బలంగా పనిచేస్తారనే వాదనలూ వినబడుతున్నాయి.

### విలక్షణమైన స్పందనతో ప్రజల్లో వెంకట్...

సాధారణంగా ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు క్షణాల వ్యవధిలో స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. కానీ, అందుకు భిన్నంగా సబ్బని వెంకట్ శైలి ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హుజూరాబాద్ పట్టణంలో పండ్ల మార్కెట్ అగ్నిప్రమాద విషయంలో వెంకట్ స్పందించిన తీరు, సాయం ప్రకటించడం, చెప్పిన సమయానికి అమలు చేయడం, నేటికీ చర్చనీయాంశమే. సామాజికవేత్త స్పందించిన తీరును చూసి ఇతర రాజకీయ పార్టీల నాయకులు స్పందించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇక ఏ అధికారం లేకున్నా సబ్బని వెంకట్ సిర్సపల్లిలో తన ఇంటి వద్ద 'ప్రజాదర్బార్' నిర్వహిస్తే జనం తండోపతండాలుగా వస్తుండటం కూడా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌యే. తన గడప తొక్కిన



ప్రజలందరి సమస్యలు ఓపిగ్గా విని పరిష్కరించడం, మాట ఇవ్వడం వంటివి వెంకట్ చేయడం చూసి నాయకులుగా ఉన్న వారు సైతం సబ్బని వెంకట్ మాదిరిగా సేవలందించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### పీపుల్స్ వాయిస్ 'వెంకట్'....

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరతపై వెంకట్ ప్రశ్నిస్తుండటం చూసి జనం తమ తరఫున ప్రశ్నించే గొంతుక, గళం 'సబ్బని' అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ న్యాయవాది శ్యామ్ సుందర్, రాజకీయ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి వంటి వారు గుండెపోటుతో మృతిచెందడం వెనక ఆస్పత్రుల్లో కార్డియాలిజిస్టు అందుబాటులో లేకపోవడం ఒక రీజన్ అని వెంకట్ వివరిస్తున్నారు. మెడికల్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించాలని కోరుతున్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఏర్పడుతుందని వాదిస్తున్నారు. హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరత, మౌలిక వసతుల లేమిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అంతటితో ఆగకుండా.. గుండె వైద్య నిపుణులను హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేటాయించాలని కోరుతూ హెల్త్ మినిస్టర్ రాజనర్సింహకు వెంకట్ వినతిపత్రం సమర్పించారు. త్వరలో కార్డియాలజిస్టులను నియమిస్తామని మంత్రి దామోదర హామీనిచ్చినట్టు వెంకట్ వెల్లడించారు. మొత్తంగా హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రజల అభివృద్ధికి నాయకుడిగా తన వంతు కృషి చేయడానికి వెంకట్ బలంగా అడుగులు వేస్తున్నట్టు స్పష్టమవుతోంది. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు దివంగత క్రికెట్ కోచ్ లవన్ కుమార్ స్మారకార్థం క్రికెట్ ట్రోఫీ నిర్వహణ, హాకీ ట్రోఫికి ఆర్థిక సాయం.., యువతకు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన, వైద్యం విషయమై ప్రభుత్వ ఆస్పత్రులతో సంప్రదింపులు, తన పలుకుబడితో సీఎంఆర్‌ఎఫ్ మంజూరుకు ప్రయత్నాలు.., నిత్యం పదుల సంఖ్యలో ఆపదలో ఉన్న వారికి అవసరమైన బ్లడ్‌ను నిమిషాల వ్యవధిలో తన టీమ్ ద్వారా అందజేస్తూ రక్తదానంలో రా'రాజు'గా నిలుస్తూ.. ప్రజా శ్రేయస్సుకు పరితపించే నాయకుడిగా వెంకట్ ముందుకు సాగుతున్నారు.

# మెప్మా ఆర్పీల అరెస్ట్...

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ మెప్మా కార్యాలయంలో దీక్షకు పిలుపునివ్వగా, హైదరాబాద్ కు వెళ్లిన రాయికల్ మెప్మా ఆర్పి లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని, జీతాలు తక్షణమే విడుదల చేయాలని,అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టాలని, ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి,పిఆర్సి అమలు చేయాలని,ఆర్పీలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఆర్పీలు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి 10 లక్షల బీమా ఇవ్వాలని,20వేల రూపాయల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ,వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని,అలాగే ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలలో సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని,ప్రభుత్వ



కార్యక్రమాలకి మహిళలను సమీకరించడంలో,ప్రభుత్వ పథకాలకు అర్హులకు అందించడంలో గణనీయమైన బాధ్యతలను మోస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు అనిత,రమ్య, జయసుధ, సుమలత, భాగ్య,అనూష, జ్యోత్స్న,రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



యాచారం డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం,నల్లవెల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయారపు శ్రవణ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని క్రమశిక్షణతో ఎదగాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు.ఉపాధ్యాయులు అయిన విద్యార్థులు వారి బోధన అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవాన్ని వ్యక్తపరుస్తూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లితండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎమ్ డి రేష్మ,ఉపాధ్యాయులు భాస్కర్ రావు,సంజయ్ కుమార్,ప్రేమ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఎస్పీ జానకి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 14, మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఎస్పీ జానకి మరియు సబ్ డివిజన్ నవాబుపేట మండల ఎస్సై విక్రం పేర్కొన్నారు.శుక్రవారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా జడ్జి,మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గమని ఏళ్ల తరబడిగా వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులు ఈ లోక్ అదాలత్ నుసద్వినియోగపరుచుకోవాలన్నారు.ఇప్పటికే తమపై కోర్టుల ఆదేశాల ప్రకారం 14వ తేదీన మెగా లోక్ అదాలత్ ఉన్న దృష్ట్యా గత నాలుగు ఐదు రోజుల నుండి జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలోని చౌరస్తాలలో ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి స్పీకర్లతో నిర్విరామంగా అనౌన్స్మెంట్ కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ఇందులో కేసును ఒక్కసారి పరిష్కరించుకుంటే అందులో కేసు పరిష్కారం అవుతే అట్టి కేసును శాశ్వతంగా కొట్టివేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నవపేట్ మండల కక్షిదారులు కోర్టులో కేసులు పెట్టుకుని ఇబ్బందులకు గురవుతున్న పిటిషనర్లు ఈ అవకాశాన్ని లోక్ అదాల ద్వారా రాజీ పడి కేసులను ఉపసంహరించుకొని రాజీమార్గంలో నడవాలనుకునే వాళ్లకు ఈ సరదా అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న దొంతి ఆవియుక్త్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) హైదరాబాదులోని ప్రముఖ దేవాలయం బల్కంపేట అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి ఆవియుక్త్ రెడ్డి కూతురు అనన్య రెడ్డి .



# బిచ్కుంద ఐ. టీ. ఐ. నీ పరిశీలించిన కలెక్టర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: బిచ్కుంద ఐ.టీ. ఐ. నీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతంగా నిర్మించాలని ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రభుత్వం యువత కోసం అనేక ట్రేడ్స్ ను ప్రవేశ పెట్టిందని, మంచిగా చదువుకొని ఉపాధి అవకాశాలను సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, తదితరులు ఉన్నారు.

# డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లను గుర్తించాలని కరీంనగర్ జిల్లా డిపిఆర్వో కు డిఎంజేయు వినతి పత్రం



కోడిమ్యాల డిసెంబర్ 13. తెలంగాణ పత్రిక.ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజంను ఫోర్త్ ఎస్టేటగా పిలుస్తారని ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాకు ధీటుగా డిజిటల్ మీడియా వచ్చేసిందని గతంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులము అయినా మేము డిజిటల్ మీడియాలోకి వచ్చి ఇండిపెండెంట్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని, అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ (డి జె ఎం యు) పనిచేస్తుందని ఐక్యత, ఆచరణ నినాదంతో పనిచేస్తున్నామని, కావున డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని, డిజిటల్ మీడియా జర్నలిస్టు పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ ల సాధనకోసండి జె ఎం యు. కృషి చేస్తుందని, డిజిటల్ మీడియా జర్నలిస్టు ల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా (డి జె ఎం యు) అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము గణేష్ జిల్లా కలెక్టర్ కు మరియు డి పి ఆర్ ఓ.కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము గణేష్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, శాధీముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి

**- మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న ఎమ్మెల్యే.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 14 మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని 68 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, శాధీముభారక్ చెక్కులను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కొల్లూరు గ్రామ పంచాయతీకి 132 కెవి సబ్ స్టేషన్ ను త్వరలో మంజూరు చేస్తానని హామీ అలాగే లోకిరేవు 8 గంటల పెద్ద చెరువులను మినీ ట్యాంకు బండ్లుగా మార్చడానికి వంతు సహకారం అందిస్తానని కచ్చితంగా ఈ చెరువులకు అభివృద్ధి పనుల కోసం త్వరలో బిల్లులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే తమ ప్రభుత్వ ఎజెండా అని అన్నారు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి సూపరింటెండెంట్ గాయత్రి గిర్దావార్ లు కిరణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ నవాబ్ పేట మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి భూపాల్ రెడ్డి వెంకటేష్ గౌడ్ నీల్య నాయక్ కోట్ల రాజేష్ శ్రీహరి కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య బంక ఆంజనేయులు చిర్ప సత్యం నీలకంఠ హమీద్ మహేక్ మైనోద్దీన్, ఖాజా మైనోద్దీన్ శంకర్ నాయక్ గోపాల్ యాదవ్ బొవల్ల రాజశేఖర్ భాస్కర్ నాయక్ రవి అమ్మపూర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు శాస్త్రవేత్తలు విద్యార్థులు...

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి14 మహబూబ్నగర్ జిల్లా భవిష్యత్తు శాస్త్రవేత్తలు విద్యార్థులే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) 2023-24 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పరిశోధనలను వెలికి తీయాలని టీచర్లకు ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భావి శాస్త్రవేత్తలు గా తయారు చేయడానికి ఉపయోగపడుతాయని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అభినందనలు తెలియజేశారు. సైన్స్ ఫెయిర్ ను మామూలు కార్యక్రమంగా భావించకుండా మీలాంటి కొంతమంది ఉపాధ్యాయులు భావించడం వల్లనే దేశానికి జాతి రత్నాలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఏమాత్రం ఏమరుపాటు వహించవద్దని , ఎప్పుడు కూడా విద్యార్థులకు కొత్త కొత్త ఆవిష్కరణలను పరిచయం చేసి వారిలో దాగిన నైపుణ్యాలను వెలికి తీయాలని అన్నారు. మీరు చేసేది ఉద్యోగమనే భావనను తొలగించుకోవాలని, బాధ్యతగా భావించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల నుంచి కూడా తప్పకుండా వచ్చే సంవత్సరం జరిగే సైన్స్ ఫెయిర్ లో పాల్గొనాలని ఆయన చెప్పారు. అనంతరం సైన్స్ ఫెయిర్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిఎస్ఓ శ్రీనివాస్, సియంఓ బాలుయాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా షెడ్యూల్ కులాల ఉపాధి మినీడైరీ పైలట్ ప్రాజెక్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం డిసెంబర్13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో ఇందుమూలముగా ములుగు జిల్లాలోని సమస్త షెడ్యూల్డ్ కులాల(%బాజ%) కుటంబాలకు తెలియచేయునది ఏమనగా షెడ్యూల్డ్ కులాల(%బాజ%) కుటంబాల ఉపాధి కోసం మినిడైరి పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా సబ్సిడీపై 02 పాడిగేదెలు ఇచ్చుట కొరకు లబ్దిదారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆసక్తి కలవారు మీ సంబంధిత ఎంపిడివో కార్యాలయములో సంప్రదించగలరు. మరియు గతంలో ఎంపిక కాబడి సబ్సిడీ మంజూరు కానీ వారు కూడా మరల దరఖాస్తు చేసుకొనవచ్చును.

**నిధుల నమూన..**

**యూనిట్ వ్యయం మొత్తం (02 పాడిగేదెలు కోసం)**

**రూ.2,00,000/-**

**1. సబ్సిడీ ( 70 %రూ.1,40,000/-**

**2. బ్యాంకు లోన్ ( 30 %)రూ. 60,000/-**

అర్హత ప్రమాణాలు:-

సంబంధిత ఎస్సి అభ్యర్థి స్థానికుడై ఉండాలి మరియు వలస వెళ్లకూడదు.ఆఫ్ లైన్ ధరఖాస్తులతో పాటు గతంలో పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి కుడా అవకాశం కలదు. వయోపరిమితి 50 సంవత్సరాలు. కుటుంబ సభ్యులలో ఒకరు మాత్రమే ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులు.అభ్యర్థి గత (5) సంవత్సరాలలో ఎస్సి కార్పోరేషన్ నుండి ఏ ఇతర ఆర్థిక సహాయాన్ని పొంది ఉండకూడదు. పాడిగేదెల మేత పెంపకం కోసం 10 గుంటలకు తక్కువ కాకుండా సాగు భూమి కలిగి ఉండాలి. లబ్ధిదారుడు పాలను విజయ డెయిరీ అథారిటీకి మాత్రమే విక్రయించాలి. అభ్యర్థులు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, కొత్త కులం %డ% ఆదాయ ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలి. వార్షిక ఆదాయం రూ. 1,50,000/- కంటే మించి ఉండకూడదు. భూమి కోల్పోయిన వారికి ఆధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.సంబంధిత లబ్ధిదారులు మీ యొక్క ఎంపిడివో లనును తేది: 30.12.2024 లోపు సంప్రదించగలరు.

# రైస్ మిల్ హమాలి కూలి రేట్లు పెంచాలి...

**- రైస్ మిల్ యూనియన్ అధ్యక్షుడు గంధం నరేందర్ కు వినతి పత్రం అందజేత**



నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రైస్ మిల్లులో పనిచేసే హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలని బి ఆర్ టి యు బి ఆర్ టి యు- ఎఐటియుసి కార్మిక సంఘాల అనుబంధ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు రైస్ మిల్ యాజమాన్య యూనియన్ అధ్యక్షుడు గంధం నరేందర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ టి యు హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ ఏ ఐ టీ యు సి జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్ లు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు రేట్లు పెరగాలని ఇట్టి ఒప్పందంలో భాగంగా ఈనెల 21తో ముగుస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని పెంచే విధంగా లేబర్ అధికారులు చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెబోయిన కొమరయ్య, గాండ్ల రాములు, బొల్లం ప్రసాద్, ఎడ్ల నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ గుడి నిర్మాణానికి... ఆర్థిక సాయం అందజేసిన ఉప సర్పంచ్ శీను



నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం చంద్రయ్య పల్లె గ్రామం బుచ్చ నాయక్ తండా హనుమాన్ దేవుని గుడికి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేశారు భాష బోయిన శీను, ఉప సర్పంచ్ ఓ బి సి నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గుడి నిర్మాణం కోసం ఈరోజు పదివేల రూపాయలు అందజేయడం జరిగింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణానికి చెందిన బొంగోని భూమా గౌడ్ భార్య భాగ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు బాపురపు నర్సయ్య,దివాకర్ రెడ్డి,షకీర్,నరసింహారెడ్డి,కడకుంట్ల నరేష్,తలారి రాజేష్,చింతలపల్లి గంగారెడ్డి,గుండేటి ఆనందం, తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి**



సిరిసిల్ల, డిసెంబర్ 13.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ ను వెంటనే ప్రకటించాలని టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం రోజున సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి టి.టి.యు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా కొండికొప్పుల రవి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.సమ్మె శిబిరాన్ని టి.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, చిరంజీవి తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 13) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యాకమషన్ ఆదేశాల మేరకు సోమవారం తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో అన్నిరకాల సౌకర్యాల తోపాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారాని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను ఇక నుండి కళాశాలకి రోజు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులకి తెలియజేశారు విద్యార్థులపై తల్లి దండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని కళాశాల నుంచి ఇంటికి వచ్చాక హెరీమ్ వర్క్ చేసేలా చూడాలని అలాగే ఇంటి వద్ద చదివించాలని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు అధ్యాపకులు వెంకన్న శ్రీనివాస్ గజానంద్ లింగం పాపారావ్ కవిత సంతోష భానుప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి




హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక)సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా బహిరంగ సభను విజయవంతం చేయాలని హసన్ పర్తి మండల సిపిఎం కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హసన్ పర్తి మండల సిపిఎం కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు హసన్ పర్తి బస్టాండ్ కూడలి వద్దనుండి శుభమస్తు గార్డెన్స్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభ ప్రారంభానికి ముందు హసన్ పర్తి బస్ స్టాండ్ నుండి బహిరంగ ప్రదేశం శుభమస్తు గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలోని సీపీఎం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజవంతం చేయాలని రాములు కోరారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వస్తుందో అలాంటి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

## -రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: శుక్రవారం నిజాం సాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ద్వారా రెండవ పంటలకు నీటిని ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ ప్రాజెక్టు ను ఆయన సందర్శించారు. విశ్రాంతి భవనం లో ఏర్పాటుచేసిన ఫోటో ఛాయా చిత్ర ప్రదర్శనను మంత్రి తిలకించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, దేశ చరిత్రలో 100 ఏళ్ల చరిత్ర కలిగి నవాబ్ అలీ నవాబ్ జంగ్ కట్టిన నిజాం సాగర్ ప్రాజెకు అని తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లు కు బోనస్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అని తెలిపారు.గత ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. శాఖకు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినా లాభం చేకూరలేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి రూ.27వేల కోట్లు ఖర్చుపెట్టినా కొత్తగా ఒక్క ఎకరాకు నీటిని అందించలేకపోయారని విమర్శించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే అది కూలిపోయిందన్నారు. కాళేశ్వరం నీటిని వినియోగించకపోయినా రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ఈ యేడు వరి ధాన్యాన్ని 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామన్నారు. రైతులకు ముందుగా ప్రకటించిన విధంగా సన్నలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని స్పష్టం చేశారు. ఐదు ఏళ్లపాటు సన్నాలకు బోనస్ ఇస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతులకు రైతు భరోసా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు నీటి విడుదల ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటిని వినియోగించుకోవాలని తెలిపారు. నాగమడుగును త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లెండి ప్రాజెక్టుపై మహారాష్ట్ర అధికారులతో చర్చలు జరిపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు 10 నెలల్లో 55 వేల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 115 కోట్ల మంది ఉచిత బస్సు సౌకర్యం పొందారని తెలిపారు. రానున్న కాలంలో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మంచి దిగుబడి ఎకరానికి 40 నుండి 50 బస్తాల ధాన్యం సాగవుతుందని తెలిపారు. తెలంగాణ లో మొదలు నాట్లు ఈ ప్రాంతంలోనే వేయడం జరుగుతుందని, రెండవ పంట కూడా ముందుగానే నార్లు వేయడం జరుగుతుందని తెలిపారు. నీటిని ఆన్ ఆఫ్ పద్ధతిలో వినియోగించు కుంటున్నామని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ, అభివృద్ధికి దూరంగా ఉన్న నియోజక వర్గం అని, లెండి, నాగమడుగు ప్రాజెక్టులు పూర్తి చేస్తే రైతాంగం బాగుపడుతుందని తెలిపారు. చిన్న చిన్న ట్యాంకులు పనులు పూర్తి చేయాలని కోరారు. నిజాంసాగర్ ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు షెట్టర్ల ఏర్పాటు కోసం నిధులివ్వాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఆగ్రో ఇండస్ట్రీ ఛైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆయా శాఖల చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన అరికెల వెంకటేశం



### - ఉపాధ్యాయ సంఘం ఎస్ జీటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 13: తెలంగాణ పత్రిక ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరికి గురవుతూ. విద్యావ్యవస్థను ప్రత్యేకంగా లేదా పరోక్షంగా ఎంతగానో ప్రభావితం చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగ భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో చేపడుతున్నటు వంటి నిరవధిక సమ్మె వల్ల విద్యావ్యవస్థ కాంప్లెక్స్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పూర్తిగా కుంటుపడింది. కావున వారి న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి వారిని క్రమబద్ధీకరించాలి. అప్పటివరకు తక్షణమే పేస్కేల్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదా వారికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉద్యోగ బెనిఫిట్స్ అన్నియు ఇవ్వాలని. ఎస్ జీటీయు రాష్ట్ర సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రాష్ట్ర మంత్రివర్యులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికేల వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్ రావు , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ ఎస్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు దుండీగల్ యాదగిరి, రాష్ట్ర కోశాధికారి దుర్గం శ్రీనివాస్,రాష్ట్ర శాఖ వ్యవస్థాపక అధ్యక్షులు ముగిలిపలం శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా టీఎస్ఎస్ యుఎస్ అధ్యక్షులు గుండా రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామన్ డైట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
### - అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహణ



సిరిసిల్ల, డిసెంబర్13.(తెలంగాణ పత్రిక)జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కే.జీ.బీ.వి , మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పిలుపు నిచ్చారు. కామన్ డైట్ మెనూ అమలు పై ఆయా విద్యాలయాల బాధ్యులు, ఇన్చార్జిలతో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం ప్రారంభోత్సవము ఉంటుందని తెలిపారు. కామన్ డైట్ ప్లాన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి హాస్టల్ లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. కిచెన్ %డ% డైనింగ్ ఎరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.శనివారం ఉదయం 11 గంటలకు వి.ఐ.పి. రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11 నుంచి 12 గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12 నుంచి 12.30 గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన హాండ్ బుక్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు వారి తల్లిదండ్రులతో పాటు భోజనం చేస్తారని తెలిపారు.మానాలలో హాజరు కానున్న విప్ రుద్రంగి మండలం మానాలలోని టీజీ టీడబ్ల్యూ ఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయంలో చేపట్టే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరు కానున్నారు. అలాగే తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని విద్యాలయంలో చేపట్టనున్న కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ దుమాల ఎల్లారెడ్డిపేటలో చేపట్టనున్న కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్, టీజీఎస్డబ్ల్యూ ఆర్ఎస్ (గర్ల్స్) చిన్న బోనాలలో నిర్వహించనున్న కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా విద్యాలయాల్లో చేపట్టనున్న కార్యక్రమాలకు మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.శనివారం నాడు కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున ఆ రోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందని, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందనే సందేశం ముఖ్య అతిథి మాట్లాడేలా చూడాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లాంచ్ సందర్భంగా తెలియజేయాలని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలకు సరుకులు ఎలా వస్తున్నాయి? కిచెన్ లో ఎలా భద్రపరచాలి? విద్యార్థులకు రుచికరమైన ఆహారం ఆదిత్య ఎందుకు తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:13( తెలంగాణ దినపత్రిక )ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రియాజ్ అలీ, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అల్తాఫ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు అరిగే సాయికుమార్, చక్రవర్తి గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు షేక్ సోఫీ, కృష్ణ రెడ్డి, కౌడిపల్లి మండల అధ్యక్షులు దన్ సింగ్, హత్నూర మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, కౌడిపల్లి మండల్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, నర్సాపూర్ మండల్ ఉపాధ్యక్షులు హాఫీజ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజు రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రజి, దశరథ్, శంకర్, మల్లేష్, సయ్యద్ నదీమ్, ఎం డి అడ్డు తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
### - ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని పేదలకు అందించడమే లక్ష్యం
### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు.





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-13 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శుక్రవారం పెద్దపల్లి పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.(72,01,052) 72 లక్షల 1 వెయ్యి 52 విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్దిదారులకు రూ.1.54 కోట్ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని, నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని, ఉదాహరణగా ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని, ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా, ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి ఎనలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని, రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

పాలకుర్తి,డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య స్పందించి పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబం అంధుడైన మారోజు శంకరాచారి సునీత దంపతుల కూతురు వివాహానికి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, సలీం ,గంగు కృష్ణమూర్తి, వెంకన్న ,నాగన్న,జమాలుద్దీన్, శ్రీనివాస్ తదితరులు,పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువకు మరమ్మతు చేయాలి...

### - రైతుల తో కలిసి సిపిఎం ఆందోళన..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 13: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం పరిధిలోని శ్రీరామ్ సాగర్ డిబిఎం 48,10 ఆర్ 1 కాల్వ కు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ రైతులతో కలిసి సిపిఎం సంబంధిత కాలువ వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ..వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు కెనాల్ తెగి లోతుగా గండి పడిందన్నారు. ఇప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో వేసంగి సాగు కు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ఇనుగుర్తి చిన్ననాగారం మీట్యా తండా తో పాటు నెల్లికుదురు మండలం రాత్తిరాం తండా నైనాల నెల్లికుదురు మదనతుర్తి రాజుల కొత్తపల్లి కాచికల్ రామన్నగూడెం తదితర గ్రామాలలో 23 కిలోమీటర్ల మేర వేలాది ఎకరాల సాగు భూములకు సంబంధిత కాలువ ద్వారా నీరు అందుతుందని చెప్పారు. ఇప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో సాగు అగమ్యగోచరంలో పడిందన్నారు. వారం రోజుల్లో రిపేరు చేసి నీరందించాలని లేని పక్షంలో రైతాంగంతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో నెల్లికుదురు మండల సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్,బానాల యాకన్న,తోట నరసయ్య, రైతులు రవి భూక్య ప్రవీణ్ ధారావత్ పాన్య వాంకుడోత్ రవి,బిచ్య నాయక్, శీను,లక్పతి సైదులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత..



**- గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్..**

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 13) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ గంభీరావుపేట మండలంలోనినర్మల గ్రామ శివారులో ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నర్మాల గ్రామానికి చెందిన నాయిని పరుశరాములు కు చెందిన ట్రాక్టర్ ను గొర్రె కిషోర్ అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని వారిని అరెస్టు చేసి వారి యొక్క ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించామని తెలుపుతూ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్సై తెలిపారు.

# ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటిని తీర్చిదిద్దుతాం-సీతక్క

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 13:- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ఐఐఐటిని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్జీయూకేటీ బాసరను మంత్రి సందర్శించారు. క్యాంపస్ కు చేరుకున్న మంత్రి కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైస్ ఛాన్సలర్, విద్యార్థులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సమావేశ మందిరంలో అధికారులతో కలిసి మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వీసి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు, భోజన శాల, వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, ఫ్యాకల్టీ సరిపడా లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. స్టూడెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, అమ్మాయిల కోసం గైనకాలజిస్ట్ ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచాలని కోరారు. స్కాలర్ షిప్స్ లేక సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని తెలిపారు. బెడ్స్, జనరల్ స్టోర్, కౌన్సిలర్ లు, స్టేడియం, మెస్ కాంట్రాక్టర్ ను మార్చాలని, మెస్ ల సంఖ్యను పెంచాలని కోరారు. ఇంజనీర్ విద్యార్థులకు లాప్టాప్ లు, ఇంటర్నెట్ సదుపాయం వైఫై, లైబ్రరీ లో వివిధ కంపిటేషన్ పుస్తకాలు, క్రీడలకు సంబంధించి పీడి లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటి తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు తక్షణం 1 కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. విద్యార్థులందరిని కలవడం ఆనందంగా ఉందని, బాసర సరస్వతి దేవి ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం 2008లో ఐఐఐటి ప్రారంభించిందని తెలిపారు. ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్యా సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్ఠాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. క్యాంపస్ లో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, నాణ్యమైన విద్యనందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందుతారని, విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. బాసర ఐఐఐటి పూర్వ విద్యార్థులు దేశంలో వివిధ రంగాలలో రానిస్తున్నారని, విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, ప్రజాప్రతినిధులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్, ఎంఎల్ సి లు బాలూరి వెంకట్, దండే విట్టల్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు





## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్స్ పంపిణీ





**- స్పెషల్ ఆఫీసర్ . బి లావణ్య**

కొడిమ్యాల డిసెంబర్ 13. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల సంద్రాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యా శాఖ ఫైనాన్స్ అధికారి రమేష్ కుమార్ జగిత్యాల సందర్శించి,పాఠశాల నిత్యావసర సరుకుల గది,వంట గది ,డార్మెటరీ పరిశీలించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు వులెన్ బ్లాంకెట్స్ ఎఫ్.ఏ.ఒ. చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి లావణ్య, సి ఆర్ టి ఎస్.సుగుణ, రమాదేవి,రజిని గంగజల, లావణ్య, పద్మ పాల్గొన్నారు.

# "తెలంగాణ పత్రిక" కథనానికి స్పందన...

**- అంతటికి కారణం ఆయనే..!?**

**- స్పందించిన పలు సంఘ నాయకులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 12:-" గాలికి వదిలేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం" అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి పలు సంఘాల నాయకులు స్పందించారు. కావాలనే కుబీర్ మండల మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయడం లేదని పలువురు ఆరోపణలు చేస్తుండగా మరికొంతమంది గతంలో బాసర మండల మార్కెట్ కమిటీని సైతం కావాలనే ఏర్పాటు చేయలేదని బాసర మండల ప్రజలు సైతం అంటున్నారు. ఇదిలా ఉంటే ఈనెల 12వ తేదిన ప్రచురితమైన కథనానికి పలువురు స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు.





**పాలకమండలిని ఏర్పాటు చేసి చిత్తశుద్ధి ఉందని నిరూపించుకోవాలి**

ముథోల్ నియోజకవర్గం లోని కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకమండలిని నియమించకపోవడంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అవలంబించిన ధోరణి సరైనది కాదు. ఎందుకంటే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్సీ రిజర్వుడ్ గా కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఆనాటి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే నియామకం జరగలేకపోయింది ఇప్పుడు మళ్ళీ అధికార పార్టీలోకి వచ్చిన తర్వాత ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పాటిల్ ను కాదని మొన్నీమధ్య భైంసా మార్కెట్ పాలకమండలిని ఏర్పాటు విషయంలో చూపిన చొరవ ఎంతుందో ప్రజలు గమనించారని అలాగే తమరి హయాంలోనే కుబీర్ మండల మార్కెట్ కమిటీ నియామకం ఎస్సీ రిజర్వుడుగా రావడంతో అప్పట్లో చేతులు తీయడం వల్ల రైతులు చాలా నష్టపోయారు. ఇప్పటికైనా సమయం ఉంది కాబట్టి భైంసా మార్కెట్ కమిటీని ఎలాగైతే ఏకపక్షంగా నియమించేందుకు ప్రయత్నాలు చేశారో అలాగే కుబీర్ మండలంలోని మార్కెట్ కమిటీ పాలకమండలిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నట్లయితే ఎస్సీలపై మమకారం ఉన్నట్లు తెలుస్తుందని, లేదంటే కావాలనే వివక్ష చూపుతున్నారని అనుకోవడంలో ఎలాంటి తప్పు లేదనిపిస్తోంది

**ఇప్పటికైనా సమయం మించిపోలేదు నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది...**

మార్కెట్ కమిటీ ఏర్పాటు విషయంలో నాయకుల అలసత్వం నిర్లక్ష్యం ఉందని స్పష్టంగా కనిపిస్తున్నటువంటి అంశం ఇది. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు నోటిఫికేషన్ వచ్చినప్పటికీ మండల ప్రాంతంలో ఉన్న నాయకుల్లో అంతర్గత విభేదాల వల్ల ఆ సమయంలో మార్కెట్ కమిటీ పాలక మండలి ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరిగిన విషయం తెలిసిందే అయినప్పటికీ. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు అటువైపుగా అడుగులు వేయకపోవడంపై కుబీర్ మండల వాసులను నిరాశపరిచినట్లే అవుతుంది. గతంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బిఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాలకమండలిని ఏర్పాటు చేసి ఉంటే ఇప్పుడు ఇన్ని సమస్యలు వచ్చి ఉండేవి కావు ఇప్పటికైనా సమయం మించిపోలేదు మూడో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి నారాయణరావు పాటిల్ తో పాటు కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ ఎమ్మెల్యే పాలకమండలి ఏర్పాటు విషయంలో చొరవ చూపినట్లయితే కుబీర్ మండల మార్కెట్ పాలకమండలి ఏర్పాటు అవుతుంది. కానీ ఆ మండలంలో ఎస్సీ రిజర్వుడ్ అంశం కావడం వల్ల మీలో మీరు చర్చించుకొంది అనడం సమంజసం ఎంత మాత్రం కాదు. అలా ఎవరికి వారే చర్యలు జరుపుకుంటే మిమ్మల్నే నమ్ముకుని ఉన్న ప్రజలు ఏమవుతారో ఆలోచించాలని కోరుతున్నాం. పాలక మండలి ఏర్పాటు చేసినట్లయితే ఎస్సీలకు న్యాయం చేసిన వారౌతారు. లేదంటే ఎస్సీలు అంటే వివక్ష చూపించిన వారు అవుతారు తప్ప, నాయకులు మాత్రం



**- తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ బీసీ హక్కుల కన్వీనర్ సుంకట పోశెట్టి**

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ విట్టల్ కాంబ్లే**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి,డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బృందావన్ గార్డెన్లో చెన్నూరు మాజీ ఎంపీటీసీ పుస్కూరి కలింగారావు కుమారుడి రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్న మండల నాయకులు

# అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతన్నలకి తప్పని తిప్పలు

**- మూడు రోజుల నుండి నిలిచిపోయిన ధాన్యపు కొనుగోలు**

**- మరో రెండు రోజులు ఆగాల్సిందేనని అధికారులు తెలిపినట్లు సమాచారం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (ముథోల్) తెలంగాణ పత్రిక-డిసెంబర్ 13:- రైతులు ఏ పంట వేశారో వ్యవసాయ అధికారులు ముందుగానే సమాచారం సేకరిస్తారు అందులో భాగంగా ఏ పంట ఎన్ని టన్నులలో ఎన్ని క్వింటాలలో తిరిగి వస్తుందో ఒక అంచనా అయితే తప్పకుండా అధికారులకు తెలిసి ఉంటుంది. కానీ ముథోల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో పంటను కొనుగోలు చేస్తున్న తరుణంలో రైతన్నలు పండించిన సోయా పంటకు సరిపడా స్టిక్కర్స్ లేనందున మండలంలో ఉన్న బోరేగాం సెంటర్లో కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు అధికారులు రైతులకు తెలియజేశారు. టోకెన్ల జారీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల మండల కేంద్రంలో కొనుగోలు చేయాల్సిన సోయా పంటను మొదలు పరిసర గ్రామాల నుండి రైతులు తమ పండించిన పంటను మండలం మొత్తం మీద ఒకే ఒక సెంటర్ ఓపెన్ చేసి అక్కడ కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని రైతులు వాపోతున్నారు పిఎసిఎస్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం వల్ల రైతులు సోయా పంటకు నిర్ణయించిన మద్దతు ధరను పొందుతారు కానీ ఇలా రోజుల తరబడి ఏదో ఒక కారణాలు చెబుతూ పంటను కొనుగోలు చేయకపోగా టోకెన్లు సరిపోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని దానివల్ల రైతులు నష్టపోవలసిన పరిస్థితి వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 4983 రూపాయిలుగా ఉన్న క్వింటాలు సోయా పంటను ఇలా రోజుల తరబడి కొనుగోలు చేయకపోతే రైతులు ప్రైవేట్ పరంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని దానివల్ల క్వింటాలుకి దాదాపు వేయి రూపాయల వరకు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పంట సాగు విస్తీర్ణం ఎంత ఉందో వ్యవసాయ అధికారులు ముందుగానే సమాచారాన్ని సేకరించినప్పటికీ కొనుగోలు సమయంలో ఇలా ఏదో ఒక కారణం చెబుతూ రైతులు పండించిన పంటను వేరే సెంటర్ కి తరలించడం వల్ల అదనంగా వాహనాల ఖర్చులను భరించాల్సి వస్తుందని అందుకు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సకాలంలో పంట కొనుగోలును వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు ఇదే విషయంపై ముథోల్ మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి దేవళ్ళ భూమేష్ సైతం తాను ఒక రైతునేనని పంటను అమ్మాలంటే ఎన్ని అంశాల నడుమ ఒక రైతు ఎలా అమ్ముతారు అని అన్నారు. వెంటనే రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.



# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేయాలి:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**-స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి**

పాలకుర్తి,డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరు సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు.

# కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి...

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ...**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:13 రాజీవ్ గాంధీ ఆడిటోరియం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి %ం% షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపదహారు రూపాయలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని సంవత్సరం కాలం గడుస్తున్న తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏదేవా చేసారు.తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలు ఆడియాశలుగా మారుతున్నాయి కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు అన్నారు. కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాల పేరుతో ప్రజా ధనం వృధా చేయడం తప్ప రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమి లేదు అన్నారు. కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ తో తులం బంగారం ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని పేర్కొన్నారు.చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తున్నారు.

# బుట్టబొమ్మ డబుల్ గేమ్..

టాలీవుడ్ అవకాశాల్ని కాదని బాలీవుడ్ కి వెళ్లింది పూజాహెగ్డే. కానీ అక్కడ కెరీర్ ఆశించి విధంగా సాగకపోవడంతో వెంటనే మళ్లీ సౌత్ ఇండస్ట్రీకి కంబ్యాక్ అయింది. ఈప్రోసస్‌లో మళ్లీ సౌత్ నుంచి అవ కాశం రావడం అన్నది అంత చిన్న విషయం కాదు. కానీ పూజా మా త్రం వాటని తెలివిగా ఒడిసి పట్టుకుంటుంది. తమిళ్ తో పాటు తెలుగు సినిమాలు కొన్నింటిని చేస్తోన్న సంగతి తెలిసిందే. విజయ్, సూర్య, నాగచైతన్య లాంటి స్టార్ హీరోల చిత్రాల్లోనే నటిస్తుంది. ఇలాంటి సమయంలో ఏ నటి అయినా సౌత్ ఇండస్ట్రీపైనే మరింత శ్రద్ధ పెట్టి పనిచేస్తుంది. కొత్త అవకాశాలు ఎలా అందుకోవడంలో కొత్త స్ట్రాటజీతో ముందుకెళ్తారు. కానీ బుట్టబొమ్మ మత్రం డబుల్ గేమ్ ఆడుతుంది. ఈడ ఉంటా? ఆడా ఉంటానంటూ ఏకంగా మూడుపరిశ్రమల్లో అవకా శాలు అందుకుంటుంది. తాజాగా మళ్లీ బాలీవుడ్ చిత్రాలకు సైన్ చేస్తుంది. ప్రస్తుతం 'దేవా'అనే చిత్రం చేస్తుంది. ఈ నేపథ్య ంలో మరో కొత్త ప్రాజెక్ట్‌లో వరుణ్ ధావన్‌కి జోడీగా నటించడానికి ఒప్పదం చేసుకుంది. ఇదొక రొమాంటిక్ కామెడీ చిత్రం. డేవిడ్ ధావన్ దీన్ని తెరకెక్కిస్తున్నాడు. మృణాల్ ఠాకూర్ కీలక పాత్ర పోషిస్తుంది. 'హైజవానీతో ఇష్క్ హైనా హై' అనే టైటిల్ పరిశీలన లో ఉంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభిం చడానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు.అంతేనే బాలీవుడ్‌లో మరోయువ హీరో సినిమాకిబుట్టబొమ్మ ఒప్పందం చేసుకుందనివార్తలొస్తున్నాయి. అంటే? అమ్మడు ఏఇండస్ట్రీని విడిచి పెట్టలేదు అన్న విషయం తేటతెల్లమవుతుంది. ఇంతకాలం బాలీవుడ్ లో అవకాశాలురాకమళ్లీ కోలీవుడ్,టాలీవుడ్ చిత్రాలపై దృష్టి పెడుతుం దనుకున్నారంతా. కంటునఓ్యాగా ఇక్కడే సినిమాలు చేస్తుందని.. బా లీవు డ్‌కివెళ్లేఅవకాశమే లేదనిఅనుకున్నారంతా. కానీ ముంబైబ్యూ టీ ప్లానింగ్ మాత్రం యూనిక్ అనిప్రూవ్ చేసింది. ఆలస్యమైనా ఎక్కడికక్కడ కొత్త అవకాశాలు సృష్టించు కుంటూ ముందుకు వెళ్తుంది.



# నా ఫిజిక్ ఫిట్‌కి రహస్యం ఇదే...!

– మీనాక్షి చౌదరి..



తెలుగు ప్రేక్షకులకు ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి మెల్లమెల్లగా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని దూసుకు పోతుంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఇటీవల బ్యాక్ టు బ్యాక్ లక్కీ భాస్కర్, మట్కా, మెకానిక్ రాకీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ ఏడాదిలో ఈమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో లక్కీ భాస్కర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోగా ఇతర సినిమాల్లో కొన్ని పర్వాలేదు అనిపిస్తే కొన్ని సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఈ ఏడాదిలో వరుసగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు వచ్చే ఏడాదిలోనూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేందుకు కమిట్ అయ్యింది. సన్నగా నాజూకుగా ఉండే ఈ అమ్మడు చాలా అందం గా కనిపిస్తూ ఉంటుంది. మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడి ఫిట్‌నెస్ గురించి, ఫిజిక్ గురించి అంతా మాట్లాడుకుంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఈమెకి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకు కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన యొక్క అందం, ముఖ్యంగా ఫిజికల్ ఫిట్‌నెస్‌కి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ఎక్కువ శాతం మంది నా ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ ఉంటారు. నా ఫిట్‌నెస్‌కి నూరు శాతం నా తండ్రి కారణం. ఆయన చిన్నప్పటి నుంచి నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. నా వెంట ఉండి స్పోర్ట్స్ లో ట్రైనింగ్ ఇప్పించారు. అందుకే నేను స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌గా చాలా మ్యాచ్‌ల్లో ఆడాను అంది. ఒక స్పోర్ట్స్ పర్సన్‌ని కనుక సహజంగానే నేను ఫిట్‌గా ఉండేందుకు వర్కౌట్లు ఎక్కువ చేసే దాన్ని, ఇప్పుడు కూడా అదే అలవాటుతో రెగ్యులర్‌గా తాను ఫిట్‌నెస్ కోసం తాను ఎక్కువగా వర్కౌట్‌లు చేస్తూ ఉంటాను అంది. అందుకే తాను ఇంత ఫిట్‌గా ఉన్నాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. వెంకటేష్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమాలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. సంక్రాంతి నుంచి ఈ అమ్మడి సందడి మొదలు పెట్టబోతుంది.






## వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి...

# 'సంక్రాంతికి వస్తున్నాం'..

రమణ గోగుల సాంగ్స్ కి తెలుగునాట ప్రత్యేకమైన ఆదరణ ఉంది. ఒకప్పుడు అతని పాటలు యువతని బాగా ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకి రమణ గోగుల ఎక్కువ మ్యూజిక్ కంపోజ్ చేయడమే కాకుండా పాటలు కూడా పాడారు. అతనికి విశేషమైన క్రేజ్ ఉంది. అయితే రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ గా విరామం తీసుకొని యూఎస్ లో సెటిల్ అయ్యారు. చాలా కాలంగా అయన సినిమాలకి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉంటే మరల విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కోసం అతనిని తీసుకొచ్చారు. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. గోదారి గట్టు మీద రామసిలకవే అంటూ సాగే ఈ పాటని రమణ గోగులతో పాడించారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ఉన్నారు. ఇక భాస్కరపట్ల రాసిన ఈ సాంగ్ ని రమణగోగుల, మధుప్రియ ఆలపించారు. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య వచ్చే భార్యాభర్తల డ్యూయెట్ గా ఈ పాట ఉంది. కంప్లీట్ విలేజ్ నేటివిటీ ఉట్టిపడే ఇంట్లో ఈ సాంగ్ ని షూట్ చేశారు. ఈ సాంగ్ తో రమణ గోగుల తిరిగి ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉందనిపిస్తోంది. డిఫరెంట్ స్టైల్ తో చక్కనైన తెలుగు సాహిత్యంతో ఈ పాట ఉండటం విశేషం. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఈ పాట కచ్చితంగా ట్రెండింగ్ లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సాంగ్ కోసం ఏరికోరి రమణ గోగులని తీసుకొచ్చి పాడించారు.

## బుచ్చిబాబు.. బన్నీ గురించి ఎందుకు చెప్పలేదు?

టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ బుచ్చి బాబు తనకంటూ ఎలాంటి ఫేమ్ సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. తొలి సినిమా ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. రూ. 100 కోట్ల హిట్ ను డెబ్యూతోనే సాధించిన డైరెక్టర్స్ లో ఒకరిగా నిలిచారు. దీంతో తెలుగు సినీ ఇండస్ట్రీకి మరో సరైన దర్శకుడు దొరికారని సినీ ప్రియులు, ఆడియన్స్ అంతా అభిప్రాయపడ్డారు. ఉప్పెన తర్వాత బుచ్చిబాబు.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తో వర్క్ చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. ఏమైందో తెలియదు కానీ ఆ కాంబో సెట్ కాలేదు. ఆ తర్వాత స్టార్ హీరో రామ్ చరణ్ తో సినిమా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. రీసెంట్ గా మైసూరులో %=జ% 16 షూటింగ్ కూడా స్టార్ట్ అయింది.

# దేవియాని శర్మ అందాల ఆరబోత



సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలో నటించిన ముద్దుగుమ్మ దేవియాని శర్మ. చేసిన సినిమాలు, పాత్రలు తక్కువే అయినా సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫాలోయింగ్ కాస్త ఎక్కువే. రెగ్యులర్‌గా ఈమె అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉన్న ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కుతూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలను చూసి చాలా మంది ఫిల్మ్ మేకర్స్ ఈమెని సంప్రదిస్తూ ఉంటారు. అంతటి అందాల ఫోటోలను ఈమె షేర్ చేస్తూ ఉంటుంది అనడంలో సందేహం లేదు. సాధారణంగా టాప్ స్టార్ హీరోయిన్స్ ఫోటోలకు సోషల్ మీడి యాలో ఎక్కువ రీచ్ ఉంటుంది. కానీ దేవి యాని శర్మ షేర్ చేసే ఫోటోలకు నెటిజన్స్ నుంచి ఎక్కువ రెస్పాన్స్ దక్కుతూ ఉంటుంది. ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటో లకు, వీడియోలకు ఎక్కువగా లైక్స్ రావడంతో పాటు, కామెంట్స్ షేర్స్ దక్కుతూ ఉంటాయి. అందుకే ఈ అమ్మ డు ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటారు. అందంగా కనిపించే దేవియాని మరోసారి తన అందాల ఫోటోలతో వార్తల్లో నిలిచింది. ఈసారి మినీ స్కర్ట్ ధరించి నడుము అందం చూపిస్తూ హొయలు పోయిన ఈ అమ్మడి లుక్‌కి నెటిజన్స్ ఫిదా అయ్యారు. థైస్‌ను చూపించడంతో పాటు, నడుము చూ పించడంతో ముద్దుగుమ్మ నుంచి చూపు తిప్పలేక పోతున్నారు. ఈ స్థాయి అందం స్టార్ హీరోయిన్స్‌కి మాత్రమే సా ధ్యం అంటూ కొందరు మాట్లాడుతూ ఉంటేమరికొందరు ఇండస్ట్రీలో ఉన్న ఎం తోమంది హీరోయిన్స్ అందంతో పోల్చి తేదేవియాని అందంఅదుర్స్ అన్నట్లు గా మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ నర్సాపూర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు



వెల్దుర్తి మండలం డిసెంబర్ 13తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పర్యటించనున్న అటవీ, పర్యావరణ ,దేవా దాయ శాఖ మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ ప ర్యటించనున్నారని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి తెలిపారు మంత్రి కొండా సురేఖ శనివారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ నియోజకవర్గంలోని అర్బన్ పార్కును సందర్శించనున్నారని అనంతరం 12 గంటలకు హత్నూర మండల కేంద్రంలో నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులు కలసి భోజనం చేస్తారని ఆవుల రాజిరెడ్డి తెలిపారు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఉదయం 9 గంటలకు అర్బన్ పార్క్ వద్దకు చేరుకోవాలని ఆయన పత్రిక ప్రకటనలు తెలిపారు

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ప్రొఫెషనరీ ఎస్సై జె అరుణ్..



చిగురుమామిడి,డిసెంబర్13:(తెలంగాణ పత్రిక):ముది మాణిక్యం ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఇందుర్తి కోయడ మెయిన్ రోడ్డుపై వాహనా దారులను తనిఖీ చేశారు మద్యం సేవించి వాహనం నడిపితే చట్టరీత్యా నేరమని ప్రొఫెషనరీ ఎస్సై జే అరుణ్ తెలిపారు వీరితో పోలీస్ సిబ్బంది లింగారెడ్డి రాజు అనిల్ ఉన్నారు.

## శబరిమలైకు భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సు సౌకర్యం: ఆర్టీసీ డిపో మేనేజర్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13:శబరిమలైకు వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు తెలంగాణ ఆర్టీసీ సంస్థ ప్రత్యేక ఆఫర్లు ప్రవేశపెట్టిందని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ రీజియన్ లోని నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ బాన్సువాడ కామారెడ్డి డిపోల నుండి శబరిమలై కి వెళ్లే అయ్యప్ప స్వాములకు ఆర్టీసీ స్పెషల్ ఎయిర్ బస్సులపై భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆమె ప్రకటనలో తెలిపారు. బస్సులో ఆడియో వీడియో అందుబాటులో లేకపోతే అయ్యప్ప స్వాములు పెట్టకే ఎందుకు అవకాశం కల్పించిందన్నారు. సాములు వంట చేసుకునేందుకు వారితో పాటు వెళ్లే ఇద్దరు వంట మనుషులకు ఫ్రీ సౌకర్యం కల్పించిందని, బస్సులలో సీట్లు ఇవ్వకుండా పది సంవత్సరాల లోపు మణికంఠ లకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని, ప్రయాణికులు సామాను తీసుకు వెళ్లేందుకు ఒక అటెండ్ సీటును ఉచితంగా ఇవ్వబడింది అన్నారు. బుకింగ్ కొరకు కామారెడ్డి డిపో 7382843747, నిజామాబాద్ 9959226022, ఆర్మూర్ 7382843133, బోధన్ 9849500725, బాన్సువాడ 9491105106 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## నేడు సత్తుపల్లిలో టీఎస్ యుటిఎఫ్ మహాసభలు




తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (డిసెంబర్ 13):సత్తుపల్లి లో జరిగే టీఎస్ యుటిఎఫ్ మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ మండలో అన్నారుగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు షేక్ లాల్ సయ్యద్, తాలూరు శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్తుపల్లి లో జరిగే జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయుల హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై సత్తుపల్లిలో జరిగే మహాసభలను జయప్రదం చేయగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ సుధా రామారావు స్వరాజ్యలక్ష్మి పి రామకృష్ణ స్వామి రాములు తదితరులు పాల్గొన్నారు

## సిఎం కప్ విజేతలకు అభినందన..

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 13: చీఫ్ మినిస్టర్ కప్ మండల స్థాయి పోటీలలో మండల కేంద్రం ఇనుగుర్తి బాలికల గురుకుల నుంచి పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైన కబడ్డీ,కొకొ,వాలీబాల్ క్రీడాకారులైన విజేతలను ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓపక్క చదువుల్లో రాణిస్తూనే.. ఆటల్లో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ విజయంలో పిఈటిల శిక్షణ అంకితభావం ప్రోత్సాహం మరువలేనిదన్నారు. పిఇటిలు కవిత, మహేశ్వరి టీచర్స్ బృందం పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక) ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సర్వే అధికారులకు ఆదేశించారు. శుక్రవారం హసన్పర్తి మండలంలోని భీమారం, పెంబర్తి గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక



ప్రదేశంలో స్థలం ఉన్నట్లయితే అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు వివరాలు యాప్‌లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,2 బిహెచ్కెనోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్దే సమాజ అభివృద్ధి

**-మంత్రి ధనసరి అనసూయ సీతక్క**







నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 13:– మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో అంబులెన్సులు, ఇందిరా మహిళా శక్తి, విజయ డైరీ క్యాంటీన్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్ లతో కలిసి మంత్రి ప్రారంభిం చారు. అనంతరం సమావేశం మందిరంలో అధికారులతో జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో 1లక్షహా 93 వేల దరఖాస్తులు వచ్చాయని, సమర్థవంతంగా సర్వే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 57 సంక్షేమ వసతి గృహాలలో బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని 30వేల విద్యార్థులకు పౌష్టికారం, వైద్య చికిత్సలతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుం దని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాల ను అందిస్తామని అన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకున్నటువంటి జిల్లా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షలకు పెంచడం జరిగిందన్నారు.యువతకు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. అనంతరం ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాలకు 400 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమ్మ రక్షిత కార్యక్రమ పోస్టర్లను మంత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, అధికారులు మహిళాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. శారద

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: తెలంగాణ పత్రిక:జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ.లక్ష్మీ శారద తెలిపారు. శనివారం అనగా తేదీ: 14.12.2024 న పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తోంది అని ఒక ప్రకటన ద్వారా ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్, మెదక్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించబడుతుంది. ఈలోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్ కేసులు,భార్యభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు, ఫైనాన్స్ చిట్ ఫండ్ కేసులు ఇతర కెసులలో ప్రజలు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని జిల్లా జడ్జి పి. శారద



కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి అభ్యర్థించారు. ఈలోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని జిల్లా జడ్జి కోరారు.

# ఉగ్రవాదులను ఉద్యమకారులుగా, రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదు

**- రైతులకు బేడీలు వేయటం సిగ్గు చేటు- రేవంత్ రెడ్డి పాలనకి, కేసీఆర్ పాలన కి తేడా ఏమీ లేదు- మారింది పాలకులు మాత్రమే పాలన కాదు- దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో బీజేపీ నాయకులు**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13:లగచర్ల రైతులకు బేడీలు వేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ ఉగ్రవాదులను ఉద్యమకారులుగా, రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదనీ అన్నారు. లగచర్ల ఘటనలో అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్న గిరిజన రైతుకి గుండెనొప్పి రావడంతో, తనను ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు ఉగ్రవాదులకు వేసినట్టు బేడీలు వేసి తీసుకెళ్ళడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రైతులకు బేడీలు వేయటం సిగ్గు చేటు అని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనకి, కేసీఆర్ పాలన కి తేడా ఏమీ లేదనీ మారింది పాలకులు మాత్రమే పాలన కాదనీ ప్రజలకి అర్థం అవుతుందని అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందనీ జోస్యం చెప్పారు. కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తీవ్ర రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు, రవీందర్, రాజు, రజినీ కాంత్, రాజేష్, రాజగోపాల్, సాయి, గోవర్ధన్, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## - కంపెనీ ప్రతినిధులతో రైతులు వాగ్వివాదం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం అవుసులోనిపల్లి, నగరం తండా, రామక్కపేటలో టీఎస్ఐకి భూములు కోల్పోయిన పలువురు రైతులు తమకు న్యాయం జరిగే వరకు పరిశ్రమల ఏర్పాటు పనులు ఆపాలని శుక్రవారం అడ్డుకున్నారు. కంపెనీ ప్రతినిధు లతో సదరు రైతులు వాగ్వాదం చేశారు. రైతులకు ఎఫ్డీసి మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రైతులకు సంపూ ర్ణగా న్యాయం చేసేంత వరకు వారికి మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె.స్తంభించిన విద్యాశాఖ కార్యకలాపాలు

**- వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు సంఘీభావం**




చిన్నశంకరంపేట డిసెంబర్ 13:– తెలంగాణ పత్రిక:తమ డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకు చేరింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఎంఆర్సి, కేజీవీబీ, యు ఆర్ ఎస్ భవిత సెంటర్లు డీఈఓ ఆఫీస్ ఎస్.టి.డి ఆఫీస్ లో పనిచేసే వివిధ కేటగిరీల ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద సమ్మె నిర్వహించినట్లు జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలిపారు.ఈ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా సమ్మెకు మద్దతు ప్రకటించాయని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెతో ఎంఆర్సిలు డిఈఓ ఆఫీసులో విద్యాశాఖ కార్యకలాపాలు స్తంభించాయని ఆయన అన్నారు. కేజీవీబీ యు ఆర్ ఎస్ లలో విద్యాబోధనకు ఆటగంగ కలిగిందని ఆయన మండిపడ్డారు. తమ డిమాండ్లను తీర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడకమల్ల వెంకన్నకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్ 13తుంగతుర్తి పట్టణ కేంద్రం లోని తడకమల్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు అని తెలుసుకొని వారి నివాసం లో తుంగతుర్తి శ్యాసన సభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు వారిని పరామర్శించి వారికి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కడియం పరమేష్, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మండల నాయకులు బొంకూరు జలంధర్,కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, బొంకూరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు..

## చెప్యాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించినఎంపీడీవో స్వరూప

కొడిమ్యాల డిసెంబర్ 13.(తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో స్వరూప మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా బియ్యం కూరగాయలు శుభ్రంగా ఉన్నవి లేనివి చూడడం జరిగింది వంట సామాగ్రిని పరిశీలించడం జరిగింది వంట మనుషులు దుస్తులు శుభ్రంగా ఉన్నాయ లేదా చూసి కచ్చితంగా గోర్లు కత్తిరించుకొని శుభ్రమైన బట్టలతో వంట చేయవలసిందిగా చెప్పడం జరిగింది.పాఠశాల పిల్లలతో కలిసి ఎంపీడీవో. స్వరూప మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. వంట వారికి వంటలు మరింత రుచికరంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప. చెప్యాల పంచాయతీ కార్యదర్శి నర్మెట స్వామి.పాఠశాల హెచ్ఎం ముదుగంటి ప్రవీణ్ కుమార్.ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది. మధ్యాహ్నం భోజనం (మిడ్డే మీల్స్)ఇన్చార్జ్ మహేశ్వరి. పాఠశాల సిబ్బంది ఉన్నారు



# శతమానం భవతి..

## డా"శ్రీకాంత్ గౌడ్ "కు కెసిఆర్ ఆశీర్వాదం..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 13: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నాగారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు జాగృతి రాష్ట్ర నేత డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని ఆయన ఎర్రవెల్లిలో శుక్రవారం బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశారు. దీంతో కెసిఆర్ శతమానం భవతి అంటూ ఆశీర్వదించి కండువా కప్పినట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పదేళ్ల ప్రగతి ని 10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వెనక్కి నెట్టడంపై తాను చేస్తున్న పోరాటానికి సిఆర్ కితాబిచ్చారన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని కెసిఆర్ భుజం తట్టి చెబుతూ మిమ్మల్ని తాము కాపాడుకుంటామని చెప్పారన్నారు. కెసిఆర్ ఇచ్చిన ధైర్యంతో ప్రభుత్వం పై అలుపెరగని పోరాటం చేస్తామని శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు.

# వధువుకు పుస్తె మెట్టెలు పంపిణీ



**కొమురవెల్లి, డిసెంబర్ 13, (తెలంగాణ పత్రిక)**కొమురవెల్లి మండలంలోని తపాస్పల్లి గ్రామానికి చెందిన పుట్ట శంకరవ్వ కైలాసం దంపతుల కూతురు పుట్ట మాధవి వివాహానికిబిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి శుక్రవారం పుస్తె మెట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయిన వారు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడం వల్ల తమ వంతు సహాయం అందించినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట కనకరాజు, లకాడ బోయిన రమేష్, ములుగు బాబు, కంకణాల కిష్టయ్య, పుట్ట సాయిలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ చేపట్టాలి

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఇందిరమ్మ నోడల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు తుంది మాధవరెడ్డి రేవూరి ప్రకాశ్ రెడ్డి, జూమ్ మీటింగ్ ద్వారా ఎం ఎల్ ఏ కేఆర్ నాగరాజు లతో కలిసి మంత్రి శ్రీమతి కొండ సురేఖ జూమ్ మీటింగ్ ద్వారా హైద్రాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. పేదవాడికి ఆకలి తీర్చడం ఎంత ముఖ్యమో తలదాచుకోవడానికి నీడ అంతకన్నా ముఖ్యమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఇంద్ర మహిళకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా, పారదర్శంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక ఆప్ ను రూపొందించి డిసెంబర్ 5వ తేదీన శ్రీకారం చుట్టడం జరిగిందని, పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు.

లబ్ధిదారుల ఇల్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించి నాలుగు దశలుగా వారికి ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందన్నారు. ఈ పథకం కింద నిర్మించే ఇల్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగది టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉండేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని,వచ్చే నాలుగు సంవత్స రాలుదశలవారీగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభు త్వం ప్రణాళిక రూపొందించి, అందులో భాగంగా ఈ ఏడాది నియోజకవ ర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ళను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న మహిళల వివరాలను సర్వేయర్లు నిష్పక్షపాతంగా అర్హుల వివరాలను ఇందిరమ్మ అప్ లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి శాయంపేట కు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన శివఅనే వ్యక్తితో జూమ్ మీటింగ్ ద్వారాఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. కమిటీ నిస్వార్థంగా పనిచేసే అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరిస్తూ జిల్లాలో గత జనవరి మాసంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 2లక్షల 33 వేల 332 మంది మహిళలు ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వ నిబంధన ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ, మున్సిపల్ , స్థాయిలలో మొత్తం 393 ఇందిరమ్మ కమిటీలను,కమిటీలో ఏడుగురు సభ్యులతో నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో 325, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12, నర్సంపేట్ మున్సిపల్ పరిది లో24, జి డబ్ల్యు ఎం సి వరంగల్ జిల్లా పరిధిలోని డివిజన్లో 32 కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న, ఫుడ్ సెక్యూరిటీ కార్డు గల, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి, ఇల్లు లేని వారికి, గుడిసె, ఎ సి టైల్ రూఫ్ కచ్చా ఇల్లు గల వారికి, అద్దెకు వారికి, ఒంటరి మహిళ, భర్త చనిపోయిన మహిళలకు ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 16 నుండి 31 లోగా సర్వే పూర్తి చేసేలా చర్యలు పటిష్ట చేపట్టడం జరిగిందని, ప్రతి సర్వేయర్ రోజుకు 25 చొప్పున 15 రోజుల్లో 500 గృహాలను సర్వే చేసేలా మొత్తం 619 సర్వేయర్లను నియమించడం జరిగిందన్నారు. సర్వే చేసే గ్రామంలో కనీసం మూడుసార్లు టామ్ టామ్ చేయిస్తున్నామని,

యాప్ లో ఖచ్చితత్వంతో కూడిన వివారాలు నమోదు జరిగేలా ఎంపీడీవో, ఎంపీవో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. వరంగల్ మహా నగరక పాలక సంస్థలోని 66 డివిజన్లలో వార్డ్ ఆఫీసర్లకు యాప్ లో వివరాల నమోదుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కచ్చితంగా సమాచారం సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతు మాధవరెడ్డి మాట్లాడుతూ నీడలేని వారికి నీడ కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని, ఒకవైపు లబ్ధిదారుల ఎంపిక మరోవైపు ఇళ్ళ నిర్మాణం ఏకకాలంలో కొనసాగించేలా అవసరమైన కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా న్యాయం చేసేలా సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు . ం

ాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులలో ఉన్నప్పటికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుటకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఇచ్చినా ఆరు గ్యారంటీలను నేరవేర్చడమే ప్రజాప్రభుత్వం ప్రాథమిక ధ్యేయమని అన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ గూడు లేని వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తన నియోజకవర్గంలో అర్హులైన అత్యంత పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అధికారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా పూర్తిగా సహకారం అందిస్తామన్నారు ఈ సమావేశంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిత,జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు ఎంపీవోలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆటలతో నైన బతుకులు మారేన

## - రోడ్లమీద ఎక్కిన మహిళ కాంట్రాక్టు ఉద్యోగులు

## -బతుకమ్మ ఆటతో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగవ రోజు కు చేరింది. బతుకమ్మ ఆడితే నాయనా తమ బతుకులు మారుతాయేమోనని మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తమని రెగ్యులర్ చేయాలని అప్పటివరకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులే తమ సమస్యల సాధనకై రోడ్డుమీద ఎక్కి బతకమ్మలు ఆడుతున్న మహిళల పట్ల నీ చిత్తశుద్ధిని నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ ,హర్యానా, హిమాచల్ ప్రదేశ్,ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, తెలంగాణ రాష్ట్రమస్తే తమ 18 సంవత్సరాల సేవలను గుర్తించి రెగ్యులరైతామని అనుకున్నామన్నారు. ఒకవేళ మీకు జీవో 16 హైకోర్టు ఇచ్చిన తీర్పు అడ్డొస్తే సెర్ప్,ఈజీఎస్ ఉద్యోగులకు వలే పే స్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇప్పటికే కేజీబీవీ లో విద్యా బోధన బంద్ అయిందని, ఎమ్మార్సీలకు తాళాలు పడ్డాయని, అన్ని సర్వేలు బహిష్కరించామని ఉద్యోగులు తెలిపారు, తమ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే విద్యార్థులతో సహా రోడ్లపై బైఠాయించి సమ్మెను ఉధృతం చేస్తాం అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు పూర్తి మద్దతు తెలుపుతూ విద్యార్థులకు విద్య నేర్పి ఉపాధ్యాయులు రోడ్లు ఎక్కడం బాధాకరమని సమస్యలు పరిష్కారం కాకుంటే విద్యార్థి సంఘాలు మద్దతిస్తూ విద్యార్థులతో సహా మీ వెంట ఉంటామని తెలిపారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా డిటిఎఫ్ బాధ్యులు విజయరామరాజు, బివిఎం రాష్ట్ర నాయకులు విట్టల్, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సి ఐ టి యు జిల్లా బాధ్యులు ఎస్ వెంకట్ గౌడ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహులు, సురేష్ గొండా, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, హరిప్రియ, మైసకల,కాళిదాస్ శైలజ,వనజ,గంగ ప్రసాద్,దినేష్ లక్ష్మణ్, శంకర్, కృష్ణ,నవీన్,లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన దొడ్డి కొమురయ్య కురుమ భవనం

## పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్,గౌడ్ సిపి అవినాష్ మహంతి. - నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 13, తెలంగాణ పత్రిక...రాజేంద్రనగర్ నియోజకవర్గం కోకాపేట్ లోని తెలంగాణ కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మ గౌరవ భవనము నిర్మాణం పూర్తి చేసుకున్నది. నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో హాస్టల్ భవనాన్ని సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, అధికారులు, సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి,రాజేంద్రనగర్ డిసిపి, ప్రజాప్రతినిధులతో కలిసి రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పనులను పరిశీలించారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రాకతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని కార్యకర్తలకు అధికారులకు సూచించారు.

# విద్యుత్తు నియంత్రికలపై పిడుగుపాటు!



గంగాధర : ఎన్నడూ లేనివిధంగా వర్షాకాలంలో ఈసారి విద్యుత్తు నియంత్రికలు కాలిపోతున్నాయి. మే 25 నుంచి జులై 28 వరకు 82 విద్యుత్తు నియంత్రికలు కాలిపోయాయి. వీటిలో 16 కేవీ నియంత్రికలు 50 కాలిపోగా 25 కేవీ నియంత్రికలు 23, 63 కేవీ నియంత్రికలు 9 కాలిపోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. వర్షాకాలంలో కొద్దిపాటి మెరుపులు, పిడుగులకే నియంత్రికలు కాలిపోతున్నాయని రైతులు తెలిపారు. వాటి స్థానంలో మరమ్మతులు చేసిన నియంత్రికలు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నా డిమాండ్‌కు సరిపడా సకాలంలో సరఫరా చేయలేక చేతులెత్తుస్తున్నారు. గంగాధర విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో ఉన్న మరమ్మతుల కేంద్రంలో గుత్తేదారు నిర్లక్ష్యంతో నియంత్రికలకు సరిగా మరమ్మతులు చేయడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వారం కిందట మంగపేట గ్రామంలో ఒకేరోజు రెండు విద్యుత్తు నియంత్రికలు కాలిపోయి రక్షిత మంచినీటి బావులతోపాటు కుటుంబాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ నియంత్రికలను తొలగించి వాటి స్థానంలో మరమ్మతు చేసిన నియంత్రికలు బిగించాల్సి ఉండగా గంగాధర మండల కేంద్రంలోని మరమ్మతుల కేంద్రంలో నియంత్రికలు అందుబాటులో లేవు. జిల్లా కేంద్రంలో కూడా నియంత్రికలు లేకపోవడంతో చొప్పదండి మండలం వెదురుగట్టలో ఉన్న నియంత్రికను సొంతంగా ట్రాక్టర్ సమకూర్చుకొని నియంత్రిక తెచ్చుకున్నారు.వాటి స్థానంలో మరమ్మతులు చేసిన నియంత్రికలు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నా డిమాండ్‌కు సరిపడా సకాలంలో సరఫరా చేయలేక చేతులెత్తుస్తున్నారు. గంగాధర విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో ఉన్న మరమ్మతుల కేంద్రంలో గుత్తేదారు నిర్లక్ష్యంతో నియంత్రికలకు సరిగా మరమ్మతులు చేయడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

# కుక్కల నియంత్రణ చర్యలు శూన్యం!



కరీంనగర్:కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలు పరుగులు పెట్టిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం పూట వీధులలో తిరుగుతూ రాకపోకలు సాగించే వృద్ధులు, పిల్లలు, మహిళల వెంట పడుతున్నాయి. రాత్రి అయితే అరుపులుతో గోల చేస్తున్నాయి. నగరంలోని బోయవాడ, సిక్కువాడీ, వావిలాలపల్లి, సప్తగిరికాలనీ, కట్టరాంపూర్, భగత్‌నగర్, శివాజీనగర్, కిసాన్‌నగర్ ప్రాంతాల్లో పలువురిపై దాడికి దిగాయి. ఓ డివిజన్ కార్పొరేటర్ నడుచుకుంటూ వెళ్తుండగా వెనక్కి నుంచి వచ్చి కరుస్తుండటంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. పురపాలక శాఖ ఆదేశాల మేరకు వీధికుక్కల నియంత్రణకు కమిటీ వేయాలని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలని ఆదేశించినా ఆ దిశగా ఎక్కడా చర్యలు కనిపించడం లేదు. యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ), జంతు సంరక్షణ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం వీధి కుక్కల సంఖ్య తగ్గించేందుకు శస్త్ర చికిత్సలు చేస్తారు. గతేడాది మార్చిలో టెండర్లు పిలవగా ఆ సమయంలో 821 శునకాలకు సంతానోత్పత్తి కలగకుండా ఆపరేషన్లు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో అప్పటి నుంచి ఇప్పటివరకు పూర్తిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే ఫిర్యాదులు అధికంగా వస్తుండటం, ప్రభుత్వం ఆదేశించడంతో ఇటీవల కమిషనర్ పశు వైద్యశాలలో ఉన్న ఏబీసీని పరిశీలించారు. అక్కడ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మరో వైపు టెండర్ ప్రక్రియ కూడా చేయాల్సి ఉంది.

అప్పటిలోగా వీటిని ఎలా నియంత్రిస్తారనేదీ ప్రశ్నార్థ కంగా మారింది. కుక్కల నియంత్రణకు మూడు, నాలుగు రోజులలో శస్త్రచికిత్సలు ప్రారంభిస్తాం. సంబంధిత ఏజెన్సీతో మాట్లాడాం. ఈలోపు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకునేందుకు ఆదేశించాం. కుక్కల సంతానం విపరీతంగా పెరిగింది. ఒక్కో వీధిలో పాతిక సంఖ్యలో తిరుగుతున్నాయి. 60 డివిజన్లలో సుమారు 4 వేల కుక్కలు ఉన్నట్లు గుర్తించారు.

# రుణ లక్ష్యం భళా.. మంజూరులో డీలా!



కొత్తగూడెం: ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు పెట్టుబడి.. భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పంట రుణాలందిస్తోంది. వార్షిక రుణ ప్రణాళికల్లో పంట రుణ లక్ష్యాలను భారీగా నిర్ణయిస్తున్నా.. వాటిని సాధించటంలో బ్యాంకర్లు తడబడుతున్నారు. పంట రుణాలను సర్కారుమాఫీ చేస్తుందని రైతులుతమ ఖాతాలనుపునరుద్ధరించు కోవటం లేదని,అందుకే కొత్తరుణాలు ఇవ్వలేకపోతున్నామని సంబంధిత అధికారులుచెబుతున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేయటంతో నిర్దేశించినలక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలిస్తారనే ఆశతో అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ వానాకాలంలో 5.74 లక్షలఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటికే పత్తి పంట అంచ నాలకు మించి సాగైనట్లు చెబుతున్నారు. ఇతర పంటల సాగుకు అన్న దాతలు సన్నద్ధమవుతున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేస్తుందనే ఆశతో రైతులు తమ ఖాతాలను పునరుద్ధరించుకోలేదు. పెట్టుబడి సాయానికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు. జిల్లాలో 28,018 రైతుల ఖాతాలకు సంబంధించి రూ.లక్షలోపు రుణాలను ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసింది. ఈనెలాఖరులోపు రూ.లక్షన్నర లోపు, పంద్రాగస్టు నాటికి రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి సాగుకు కలిపి రైతులకు రూ.2,477.27కోట్ల పంట రుణాలివ్వాలని లక్ష్యం నిర్ణయించగా.. రూ.1,354.31 కోట్లు (54.67శాతం) మాత్రమే ఇచ్చారు. 2023-24లో రూ.2,710.98 కోట్ల పంట రుణాలు మంజూరు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నా.. ఇచ్చింది రూ.1,400.24 (51.65శాతం) కోట్లు మాత్రమే. ప్రభుత్వం రూ.2లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తుండటంతో రైతులకు 2024-25లో కచ్చితంగా కొత్త రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈసారి వర్షాకాలంలో రూ.1,271 కోట్లు, యాసంగిలో రూ.846.33 కోట్ల పంట రుణాలను రైతులకు అందిం చాలి. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇటీవల నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో రుణమాఫీ డబ్బులను.. మాఫీ కోసమే వినియోగించాలని ఆదేశించారు.

# జాతీయ మెగా లోక్ ....
# అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా జడ్జి సునీత కొంచాల**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13ఈనెల 14నజిల్లాలో నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పేర్కొన్నారు.గురువారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గమని ఏళ్ల తరబడిగా వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులుఈలోక్అదాలత్నుసద్వినియోగపరుచుకోవాలన్నారు.ఇప్పటికే తమపై కోర్టుల ఆదేశాల ప్రకారం 14వ తేదీన మెగా లోక్ అదాలత్ ఉన్న దృష్ట్యా గత నాలుగు ఐదు రోజుల నుండి జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలోని చౌరస్తాలలో ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి స్పీకర్లతో నిర్విరామంగా



అనౌన్స్మెంట్ కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ఇందులో కేసును ఒక్కసారి పరిష్కరించుకుంటే అందులో కేసు పరిష్కారం అవుతే అట్టి కేసును శాశ్వతంగా కొట్టివేయడం జరుగుతుందన్నారు.

# మెడికూర్ కార్డు తోనే అనేక ప్రయోజనాలు

**-వైద్య సేవలలో సరికొత్త ఆవిష్కరణ**
**-ఏసీబీ రాజా వెంకటరెడ్డి**

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 13 ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'మెడికవర్ హాస్పిటల్ మెడి కవర్డు ఫ్యామిలీ కార్డు తీసుకురావడం అభినందనీయమని ఏసీబీ రాజా వెంకటరెడ్డి అన్నారు. మేడి కవర్డ్ ఫ్యామిలీ కార్డును ఏసీపి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు మెడికవర్ సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని ఆర్థిక స్తోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఫ్యామిలీ కార్డు ముందడుగు అని పేర్కొన్నారు పేరు వయసు అడ్రస్ బ్లడ్ గ్రూప్ ఫోన్ నెంబర్ తదితర వివరాలను అందించిన వెంటనే డిజిటల్ కార్డు అందజేస్తామని తెలిపారు. పొందిన వారికి 23 మెడికవర్ ఆసుపత్రిలో ఓపి కన్సల్టేషన్ పై 30 శాతం, తగ్గింపు ఔట్



పేషెంట్ సేవలపై 15 శాతం ఇన్ పేషెంట్ సేవలపై 10 శాతం ఉంటుందని ఒక కుటుంబంలో గరిష్ఠంగా నలుగురు లబ్ధి పొందచ్చని వివరించారు కార్డుపై రివార్డులు ఉంటాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెటింగ్ హెడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడ పోటీలలో
# గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ....

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా రాయికల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ అర్బన్ లెవెల్ క్రీడలలో శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ రాయికల్ విద్యార్థులు అండర్ 18 సీనియర్ బాయ్స్ వాలీబాల్ లో ప్రథమ బహుమతి, సీనియర్ గర్ల్స్ వాలీబాల్ ద్వితీయ బహుమతి, సీనియర్ బాయ్స్ కోకో ప్రథమ బహుమతి,లాంగ్ జంప్ లో మిడిదొడ్డి మహిత ప్రథమ బహుమతి, లాంగ్ జంప్ రెండో బహుమతి,షార్ట్ పుట్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో మొదటి బహుమతి మొత్తం మూడు విభాగాలలో జోగుల నక్షత్ర,100 మీటర్స్ రన్నింగ్ మొదటి బహుమతి జోగుల నక్షత్ర 200 మీటర్స్ రన్నింగ్ బాయ్స్ రెండో బహుమతి జాప ఆశ్రిత్, 400 మీటర్స్ బాయ్స్ రెండో బహుమతి కొక్కెర హర్షవర్ధన్, లాంగ్ జంప్ సీనియర్ బాయ్స్ కన్సోలేషన్ బోడుగ0 రిషింద్ర,100 మీటర్స్



సీనియర్ గర్ల్స్ కన్సోలేషన్, 200 మీటర్స్ సీనియర్ గర్ల్స్ కన్సోలేషన్ మిడిదొడ్డి మహిత లు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, యజ్ఞశ్రీ, కాకర శ్రీనివాస్ రెడ్డి, అనిత, రాజేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అభినందించారు.

# తాండూరు ఎస్సీ హాస్టల్
# సందర్శనకు వెళ్తున్న మాజీ మంత్రుల అక్రమ అరెస్టు

**-అక్రమ అరెస్ట్ ను ఖండించిన**
**కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల, డిసెంబర్ 13.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని గురువారం రోజున తాండూరు ఎస్సీ హాస్టల్ సందర్శనకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మరియు బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులను వికారాబాద్ లో అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయడం పట్ల శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి విభాగం రాష్ట్ర కంచర్ల రవి గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మాజీ మంత్రులు , బి ఆర్ ఎస్ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు . బి ఆర్ ఎస్ నాయకులు గురుకుల బాట చేపడితే ఈ కాంగ్రెస్ సర్కారు ఉలికిపాటు పడుతుందని. ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళితే మాజీ మంత్రులు ఆడబిడ్డలు అని చూడకుండా ఇలా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం సరికాదు అని ఇది ముమ్మాటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రే అని ఆయన అన్నారు. మొన్నటి రోజున వికారాబాద్ జిల్లా తాండూరు ఎస్సీ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురై అయ్యారని వారి పరిస్థితి ఎలా ఉందో అని తెలుసుకొని పరామర్శించేందుకు వెళ్తున్న బి. ఆర్.ఎస్ మాజీ మంత్రులను అడ్డుకొని అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని విద్యార్థులను పరామర్శించేందుకు వెళితే హాస్టలలోని బండారం బయటపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందని అన్నారు. అందుకే ఇలా అక్రమ అరెస్టులు చేస్తున్నారని. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన పేద విద్యార్థులకు ఆహారం పెట్టలేని పరిస్థితి దౌర్భాగ్యం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని . ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఈ సంవత్సర కాలంలో 50 కి పైగా మరణాలు 700కు పైగా ఫుడ్ పాయిజన్ తొ ఆస్పత్రి పాలయ్యారని . విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ పెట్టుకున్న



ఇంతవరకు నోరు మెదపకపోవడం ఎన్ని ఘటనలు జరిగినా దున్నపోతు మీద వర్షం పడ్డట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని. ప్రధాన ప్రతిపక్షమైన బి .ఆర్ .ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్న అన్యాలను అక్రమాలను అరికడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంనికి పాలన చేయడం చేతకాక ఇలా ఎక్కడికి అక్కడ నిర్బంధించడం అక్రమ అరెస్టు చేయడం చాలా దురదృష్టమని . ముఖ్యమంత్రి ప్రకటనలు చేయడం తప్ప వాటి అమలు చేయడంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అయినా అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో గురుకులాలను వెయ్యికి పెంచి విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా విద్యతో పాటు మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించారని . వాటిని అన్నిటినీ ఈ కాంగ్రెస్ తుంగలో తొక్కారు అని .ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఇలాంటి ఘటనలకు కారణమైన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించి వారికి సరైన శిక్ష వేయాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులుముగ్ధం అనిల్ గౌడ్ నవీన్ కుమార్. కొడం వెంకటేష్. సామల శ్రీకాంత్.ఎండి అక్రమ్.అస్లాం వినయ్ . తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 13 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గాన్ని ఎస్ఎస్ కేబుల్ యాజమాన్యం కూర అంజిరెడ్డి,పూర్మాని లింగారెడ్డి, మేనేజర్ ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించి దేవుని చిత్రపటాన్ని అందజేశారు. అలాగే ద్వారక ఫర్నిచర్ వారి ఆధ్వర్యంలో పాలకవర్గాన్ని దండలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రణయ్ మాట్లాడుతూ.. నూతన పాలకవర్గాన్ని ప్రత్యేకంగా సన్మానించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో ప్రజలకు సంబంధించి ఎటువంటి సమస్యలు వచ్చిన మా దృష్టికి తీసుకొస్తే సంబంధిత వారితో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులైన ఉపాధ్యక్షులు కంకణాల రాజేష్, ప్రధాన కార్యదర్శి బర్ల బాలు, కోశాధికారి కలకుంట్ల శ్రీనాథ్ రావు, సహాయ కార్యదర్శి దాసరి పరుశురాములు, సాంస్కృతి కార్యదర్శి బర్ల ఎస్పాల్ మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# విలేకరులపై దాడిని నిరసిస్తూ
# మెట్ పల్లి జర్నలిస్టులఆధ్వర్యంలో రాస్తారోకో

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): హైదరాబాద్ లో సినీనటుడు మంచు మోహనబాబు మీడియాపై చేసిన దాడిని ప లు జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.జర్నలిస్టు సంఘాల,ఆధర్యంలో మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు, మాట్లాడుతూ సమాజంలో సినీనటునిగా పేరు ప్రఖ్యాతలు కలిగిన మోహనబాబు తన కుటుంబంలో చోటుచేసుకున్న పరిణామాలతో సహనం కోల్పోయి మీడియాపై దాడి చేసిన మోహనబాబుపై ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులకు,కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ నాయకులుమద్దతు తెలిపారు.

# ఫర్టిలైజర్ డీలర్స్ రైతులకు
# నాణ్యమైన విత్తనాలు అందించాలి..

.మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్..(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 13)రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలో గల ఫెర్టిలైజర్ డీలర్స్ తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మాట్లాడుతూ డీలర్స్ వారి స్టాక్ రిజిస్టర్ వివరాలుసక్రమంగానిర్వహించుకోవాలని రైతులకు అవసరమైన ఎరువులు యూరియా డిఎపి అందుబాటులో ఉంచుకోవలని ఎరువుల విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు రైతులకు కలగజేయకుండా ఉండాలని రైతులు గుర్తింపు ఉన్న డీలర్స్ షాపులలో మాత్రమే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయవలసిందిగా కోరారు ఫర్టిలైజర్ డీలర్ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందజేయవలసిందిగా కొరడమైనది.ఇట్టి కార్యక్రమంలో



మండలంలోని ఫెర్టిలైజర్ డీలర్స్ వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నమ్మించి మోసం చేశారు...
# రోడ్డు మార్గం ఉందని రోడ్డున పడేస్తున్నారు

**-ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్ వాసుల ఆవేదన**
**తెలియజేశారు...**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి: డిసెంబర్:13 నిజామాబాద్ కలెక్టరేట్ బైపాస్ రోడ్ లో గల ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్స్ కు బైపాస్ రోడ్డు నుండి దారి ఉందని నమ్మించి అపార్ట్మెంట్స్ లోని ప్లాట్ లను అమ్మి బిల్డర్ మోసం చేశాడని ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్ వాసులు ఆరోపించారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మామ రామ్ కిషన్ రావు తన అనుచరుల బలగంతో బెదిరిస్తూ అపార్ట్మెంట్స్ వైపు ఉన్న ప్రధాన రోడ్డుని కబ్జర్వ్ చేస్తున్నారని. ఇదేమిటని ప్రశ్నిస్తే అపార్ట్మెంట్ నివాసితుల పైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. గురువారం ప్రెస్ క్లబ్లో నగేష్ అనే వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి ఇది తన వ్యక్తిగత విషయమని ఎందులో కవిత కుటుంబానికి వాళ్ల మామ ఎటువంటి సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు అతను చూపించిన డాక్యుమెంట్లో అతనితో పాటు రామకృష్ణారావు కొడుకు అరుణ్ కోడలు మరో వ్యక్తి



ఉన్నట్లు ఆధారాలు చూపించారు రోడ్డు నమ్మించి నాణ్యత లేకుండా అపార్ట్మెంట్ నిర్మించి తమకు అప్పగించిన అటల్ బిల్డర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు ఆదే ప్రవీణ్ ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్స్ వాసులకు సంఘీభావం తెలుపుతూ కల్వకుంట్ల కుటుంబం కబ్జాలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు అపార్ట్మెంట్స్ రోడ్డు విషయమై నిజామాబాద్ నగర మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో గోపి ప్రవీణ్ తో పాటు ఆర్కే ఆర్ అపార్ట్మెంట్ లోని ఫ్లాట్స్ యజమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటిల్లో
# సోను కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ





ఆమనగల్ డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సోను కరాటే అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరించారు. హైదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి. ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మార్షియల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంఫియన్ షిప్ లో సోను కరాటే అకాడమీ విద్యార్థులు గోల్డ్ మెడల్ పతకాలు సాధించినట్లు సోను కరాటే అకాడమీ మాస్టర్ సోను తెలిపారు. ఈ పోటీల్లో ప్రణవి, దీక్షిత, శ్రవంతి, పింకీ, అరుణ, అస్మిక, హిందు, పల్లవి, గాయత్రి, నిహారిక, జస్విక బంగారు పతాకాలు సాధించారు, వైశాలి, అశ్విని సిల్వర్ పతకాలు సాధించినట్లు మాస్టర్ సోను తెలిపారు. ఈ పోటీల్లో సోను అకాడమి నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొంటే 11 మంది బంగారు పతకాలు, 3 మందికి సిల్వర్ పతకాలు సాధించడంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ విద్యార్థులను, సోను కరాటే అకాడమీ మాస్టర్ సోను అకాడమీ మాస్టర్లను అభినందించి సన్మానించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో రిటైర్డ్
# విద్యాశాఖఅధికారి చంద్రమోహన్

పాలకుర్తి డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉమ్మడి వరంగల్ జిల్లా రిటైర్డ్ విద్యాశాఖ అధికారి గూడూరు కు చెందిన ఏలే చంద్రమోహన్ పోటీ చేయబోతున్నారు. 2025 మార్చిలో జరిగే ఈ ఎన్నికల కోసం ఇప్పటికే అరుహులైన ఉపాధ్యాయులు ,అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకున్నారు .చంద్రమోహన్ 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు.



ప్రభుత్వ బీఈడీ కాలేజీలో అధ్యాపకుడిగా కూడా విధులను నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ మహబూబ్నగర్ నల్గొండ జిల్లాలలో డీఈవోగా పనిచేశారు. 2018 లోనూ వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోను పోటీ చేశారు.ఈ ఎన్నికల ట చంద్రమోహన్ తెలియజేశారు. ఈ మేరకు ప్రచారం కూడా మొదలుపెట్టారు. టీఎస్ యుటిఎఫ్ మద్దతుతో అలుగు నర్సిరెడ్డి మరోసారి ఎమ్మెల్సీ బరిలో ఉండబోతున్నారు. టి ఎస్ పి ఆర్ టి యు అభ్యర్థిగా పింగళి శ్రీపాల్ రెడ్డి ప్రచారం ప్రచారం మొదలు పెట్టారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతి, యువకులకు ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా

**-డిసెంబర్ 19వ తేదీ లోపు సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిదిలో పేరు నమోదు చేసుకోగలరు.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,**



సిరిసిల్ల, డిసెంబర్ 13.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని జిల్లాలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...డ్రైవింగ్ చేసే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా ఇన్సూరెన్స్ చాలా ముఖ్యం అని దానికోసం జిల్లా పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మెళ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల డిసెంబర్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు (%వాాజ వీజుమీ, ~ాణనాా= జూా=ణ% ) తో మీ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని,పెరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్ లు నిర్వహించి,అందులో అర్హత సాధించిన వారికి తదనంతరం లైసెన్స్ లు జారిచేయడం జరుగుతుందన్నారు తెలిపారు.

# అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తాసిల్దార్ల పైఏసీబీదాడులు నిర్వహించాలి

**-ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నవారిని గుర్తించండి**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తాసిల్దార్ల పై ఏసీబీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు సిపిఎం పార్టీ చేసిన ప్రచారంలో భాగంగా తమ దృష్టికి చాలా విషయాలు వచ్చాయని అందులో వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు పలుకుబడి గల వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, కుంటలు, చెరువుల భూమిని సైతం కబ్జాలు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులకు రెవెన్యూ వివిధ మండలాల్లోని తాసిల్దారులు కొందరు అధిక డబ్బులు తీసుకొని అసైన్మెంట్ భూములను సైతం పట్టా భూములుగా మార్చిన అధికారులు ఉన్నారని, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించుకున్నారని ఏసీబీ అధికారులు గుర్తించి అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేద రైతులు తమ తండ్రుల పేరుపై ఉన్న అసైన్మెంట్ భూములను తమ పేరుపై మార్చాలని తాసిల్దార్ కార్యాలయల తిరుగుతున్న వారి పేర్లు మార్చడం లేదని, కొన్నిచోట్ల డబ్బులు తీసుకొని మార్చిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి అవినీతి తాసిల్దార్లను ప్రభుత్వమే గుర్తించాలని బీద రైతు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నరాన్నారు. అలాంటిది ఏసీబీ కార్యాలయానికి వెళ్లి వారికి ఫిర్యాదు చేయాలంటే అమాయకులైన రైతులకు తెలియదన్నారు. కామారెడ్డి, ఉమ్మడి మాచారెడ్డి తదితర మండలాల్లో చాలా చోట్ల దేవాలయ, ప్రభుత్వ, కుంటలు చెరువుల శిఖం భూములను రాజకీయ నాయకులకు కొందరు తాసిల్దార్లు పట్ట భూములుగా మార్చి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. చాలాచోట్ల కుంటలను కబ్జాలు చేసి అక్కడ వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గౌండ, అజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:13 రాజీవ్ గాంధీ ఆడిటోరియం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి %ఙ% షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని సంవత్సరం కాలం గడుస్తున్న తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు.తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలు ఆడిఆశలుగా మారుతున్నాయి కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు అన్నారు.కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాల పేరుతో ప్రజా ధనం వృధా చేయడం తప్ప రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమి లేదు అన్నారు. కల్యాణ లక్ష్మి.షాది ముబారక్ తో తులం బంగారం ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని పేర్కొన్నారు.చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తన్నారు. అనంతరం సౌత్.నార్త్ జోన్లకు చెందిన 801మంది లబ్దిదారులకు 8,01,92,916 కోట్ల రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 1 వ వార్డు లో అభివృద్ధి పనులు ప్రారంభించిన కౌన్సిలర్

**-దేవోజు తిరుమల సదానందం**



నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని ఒకటో వార్డ్ మున్సిపల్ నిధుల నుండి గుంటీ సంజీవ ఇంటి నుండి లౌద్య విజయ ఇంటి వరకూ..గద్దె కనకయ్య ఇంటి నుండి నంది ఉపేందర్ ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది..ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ ..గతంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 1వ వార్డు అభివృద్ధి కోసమై టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి 1 కోటి 60 లక్షలు రూపాయలు మంజూరు చేయించారు అన్ని అన్నారు..అభివృద్ధి పనులు ఎస్సీ రిజర్వ్ అయినందున ఎవరు టెండర్ వేయడానికి ముందుకు రాకపోతే..కౌన్సిలర్ గా నా బాధ్యతగా వార్డు ప్రజలు మట్టి రోడ్లలో ఇబ్బంది పడుతున్నారు అని...నేనే అట్టి పనులకు మంద ప్రసాద అనే వ్యక్తితో 15 వేల రూపాయలు ఇచ్చి టెండర్ వేయించడం జరిగింది అన్నారు..అట్టి టెండర్ ను ఎవరైతే రద్దు చేయించినారో..దయచేసి 1వ వార్డు ప్రజల తరఫున పాదాభివందనం చేసి చెప్తున్నా..నా టెండర్ డబ్బులు పోయిన నాకు బాధ లేదు కానీ..మరల వేరే వారు వ్యక్తి టెండర్ వేసిన కూడా రద్దు చేయించినారు..కావున దయచేసి మీరు ఎవరైతే ఆ పని చేయాలనుకున్నారో తొందరగా రీటెండర్ వేసి 1వ వార్డు ప్రజల బాధలను గుర్తించి అట్టి పనులను వెంటనే ప్రారంభించాల 1వ వార్డు కౌన్సిలర్ గా మమ్మల్ని వేడుకుంటున్నాను..ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా ప్రాథమిక పాఠశాల, బాలికల పాఠశాలను పరిశీలించిన,మున్సిపల్ చైర్ పర్సన్

**-గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13: కామారెడ్డి శుక్రవారం పట్టణంలోని 27వ,వార్డులోని ముధం కాలనీలో అకస్మాత్తుగా,జిల్లా బాలికల ఉన్నత పాఠశాల మండల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కోరిక, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని,ఆదేశించారు, అలాగే మెనూ ప్రకారం భోజనాన్ని ఆకు కూరగాయలను,గుడ్లు,పప్పు, ఉండేటట్టు చూడాలని,పాఠశాల సిబ్బందికి,మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్, పిడుగు మమతా సాయిబాబా,పాఠశాల వాయిస్ ప్రిన్సిపాల్, సావిత్రి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో - రావు





ఎలిగేడు, డిసెంబర్13, (తెలంగాణ ప్రతిక)– తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఎలిగేడు మండల స్థాయి క్రీడలు, ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రారంభించిన ఎంపీడీవో భాస్కరరావు. ఈ సందర్భంగా ఎలిగేడు మండల ఎంపీడీవో భాస్కరరావు, మండల ఎంఈఓ నరేంద్ర చారి, ఎలిగేడు కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావు మాట్లాడుతూ, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు యువతీ యువకులు క్రీడల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. కబడ్డీ బాలుర విభాగంలో ఎలిగేడు, బాలికల విభాగంలో ధూళికట్ట గెలుపొందినారని, ద్వితీయ స్థానం బాలుర విభాగంలో ధూళికట్ట, బాలికల విభాగంలో ఎలిగేడు సాధించినారు. క్రీడల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ పాల్గొని, సీఎం ప్రశాంతంగా చక్కగా నిర్వహించినందుకు ఎంపీడీవో మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను, పిటి ప్రణయ్, ధూళికట్ట పిటి శ్రీకాంత్ లను అభినందించినారు. అనంతరం గెలుపొందిన వ్యక్తులకు స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎంఈఓ, హెడ్మాస్టర్, బహుమతి ప్రధానం చేశారు.

# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్సిఫారసులు అమలు చేయాలి

**-అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎ.ఐ.పీ.కే.ఎస్)**

**-తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) దేశంలోని రైతాంగం పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ.ఐ. పీ.కే.ఎస్. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి, చంద్రన్నలు మాట్లాడుతూ... రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట5 నుండి 7 కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలు విధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను దొడ్డు ధాన్యానికి కూడా వర్తింప చేయాలని అన్నారు. వరి, పత్తి ,మొక్కజొన్న, మిర్చి, ఇతర అన్ని రకాల పంటలకు పంట బీమా పథకాన్ని, అలాగే రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15,000 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని, లేకపోతే రైతు కూలీలంతా సంఘటితమై ఢిల్లీ తరహాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏ.ఐ.పి.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు ధార లింగన్న,కత్తుల కొమురయ్య, గటికొప్పుల రవి, కుమార్,యాకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా వల్ల ఆత్మస్థైర్యంతో పాటు ఆరోగ్యం చేకూరుతుంది





**-యోగా గురూజీ సురేందర్ గౌడ్**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్13 తెలంగాణ పత్రిక యోగ అభ్యసించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని పతంజలి యోగ గురూజీ సురేందర్ గౌడ్ సూచించారు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగ పై ఒక రోజు అవగాహన శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సురేందర్ గురూజీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు యోగాను అభ్యసించడం వల్ల ఆత్మస్థైర్యంతో పాటు ఆరోగ్యం చేకూరుతుందన్నారు విద్యార్థులకు ఆత్మస్థైర్యం అలవడితే విద్య లో ర్యాంకులను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు ఈ సందర్భంగా యోగా అంటే ఏమిటి మనకు ఇంతవరకు ఉపయోగపడుతుందని అన్ని విషయాలను తెలియజేశారు ఈ మేరకు పతంజలి యోగాలో వ్యాయామాలు ప్రాణాయామ ఆసనాలు ధ్యానం వంటి క్రియలు ఉంటాయని తెలిపారు ప్రతిరోజు విద్యార్థులు తప్పనిసరిగా యోగ విద్యను అభ్యసించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సాంబయ్య ఉపాధ్యాయులు జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు ముత్యాలు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప దేవాలయంలో 30వ మహా అన్నదాన ప్రసాద వితరణ



నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణము నందు ఈరోజు 13 డిసెంబర్ 2024 శుక్రవారం రోజున శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు నైవేద్య వితరణ దాతలుపాలడుగుల పూర్ణచందర్ శ్రీలత జన్మదిన సందర్భం వేములపల్లి మాధవి సంతోష్ కుమార్ దంపతుల కూతురు శ్రీహిత జన్మదినం నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ కాకతీయ గురుకులం రుద్రగూడెం కమలాకర్ రావు, మల్లంపాటి సుప్రియ వంశీకృష్ణ దంపతుల కుమారుదు దాత్రిక్ కేతిడి భర్గవి అశోక్ రెడ్డి జాతోత్ మీనాక్షి మంజులాల్ పశువుల డాక్టర్ చెన్నారావుపేట విజయ హరీష్ రెడ్డి గోదావరిఖని చాపల శ్రీనివాస్ సుమలత పరిష హిమగిరి కంచు రవి మంజుల శశి ప్రీతం జన్మదినంలు అర్చకులు ఫ్రాన్స్ పూజ నిర్వహణలో పూజా నిర్వహణలో ఆలయం అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ నుండి నూతన వస్త్రాలు ధరించి శిరస్సుపై స్వామివారి నైవేద్యం తీసుకురాగా 18 మెట్ల పై జ్యోతి లు వెలిగిస్తూస్వామివారికి నైవేద్యంగా సమర్పించగా శరణు ఘోషలతో మాలదర స్వాములకు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య, బండారి పల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ పిన్న రామనాథం దొడ్డ వేణు మల్యాల రాజు శ్రీరాముల శంకరయ్య, మర్రి రాజు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మాలదర స్వాములు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- అలరించిన సైన్స్ ఫెయిర్**
**- రామగుండం, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-13 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పాఠశాలలో చదివి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వెళ్లలేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి

**-డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామానికి చెందిన అనిల్-రవళి ల వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, జిల్లా యువ మోర్చ కార్యదర్శి ఎర్ర రాజు, ఖానపురం మండల నాయకులు రాధారపు అశోక్, ఈసం లక్ష్మీనారాయణ, చెన్నరావుపేట మండల సోషల్ మీడియా



ఇన్చార్జి కీసరి సాంబరాజు, బోయిన రాకేష్, దయ్యాల ప్రవీణ్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-13 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానంలో ఈనెల 14 శనివారం కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి గుజ్జుల కరుణాకర్ రెడ్డి తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వర్జినల్ ఆధార్ కార్డుతో హాజరుకావాలని బాలురు 70 కేజీల బరువు, బాలికలు 65 కేజీల బరువు ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని అన్నారు.



# నూతన ఎస్సై ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక13
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలానికి నూతనంగా ఎస్సై బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ ని చిన్నంబావి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జగదీష్,చిన్నంబావి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుజ్జుల బాలకృష్ణ,యువనాయకులు జుర్రు పరశు రాముడు,శివ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ

సిరిసిల్ల,డిసెంబర్13.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి పి సి పి ఎన్ టి టి లో తనిఖీ భాగం లో సిరిసిల్ల పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయనైనది. ఈ తనిఖీల్లో భాగంగా ఫారం ఎఫ్ ఆడిట్ లో రిజిస్టర్లను తనిఖీ చేయనైనది. గర్భస్థ పూర్వ పిండ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపిన, అబార్షన్లు జరిపిన స్కానింగ్ నిర్వాహకులపై మరియు హాస్పిటల్ పై చట్ట ప్రకారము చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ, నిబంధనలను అనుసరించి పి సి పి ఎన్ డిటి చట్టాన్ని అమలు చేయవలసిన అవసరము( బాలికల రక్షణ) తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్



నహిమ జోహన్, బాలయ్య హెచ్ ఈ పాల్గొన్నారు.

# గత పాలకుల శిలాఫలకాలు ధ్వంసం

పాలకుర్తి,డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని కిష్టపురం తండాలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన శిలాఫలకలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన శిలాఫలకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన పత్తి పంటను జిన్నింగ్ మిల్లులో వెంటనే కొనుగోలు చేయాలి





**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్13:శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో సిసిఐ కృష్ణ నేచరల్ ఫైబర్ ప్రైవేటు లిమిటెడ్ జిన్నింగ్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పత్తి నీ తేమశాతం పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పత్తి విక్రయ చెల్లింపులో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని అడిగారు. రైతులకు చెల్లింపుల విషయాన్ని సీసీఐ ఇన్చార్జి నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిన్నింగ్ ప్రాసెసింగ్, బెల్ ప్రాసెసింగ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, కార్యదర్శి రాం నాథ్ రావు, తహసీల్దార్ ముజీప్, ఎంపీడీఓ రాణీ, ఎంపీఒ వెంకట నరసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఇంటింటనిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
నర్సంపేట పట్టణంలోని 8వ డివిజన్లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అదేశల మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఇంటింట నిర్వహించడం జరుగుతున్నది. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాడెం నాగేశ్వర్, గిరగాని రమేష్, ఆకుల శ్రీను దమయంతి, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడు ఇంటి కలను నెరవేరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



# రైతుల సమస్య పై స్పందించిన నాగునాయక్

మఠంపల్లి, డిశంబర్ 13(తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యం లో మఠంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ ఆదేశాల మేరకు మంచ్య తండా రైతులపొలాలకు వచ్చే వేములూరి కాలువలో నాచు అడ్డుపడి నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు శుక్రవారం సుమారు 50 మంది కూలీలతో తన స్వంత ఖర్చులతో మచ్య తండ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోత్ నాగ నాయక్ నాచు తియించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో గిరిజన రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**-పట్టించుకోని విద్యుత్ అధికారులు.**

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు లో గల వెంకటేశ్వర స్వామి టెంపుల్ ముందు వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా తయారయింది దీంతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు అటువైపు వెళ్లి వ్యవసాయం చేయాలి అంటే భయంగా ఉంది అన్నారు. సంబంధిత అధికారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం చోట నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



# ప్రయాణికుడికి బ్యాగును అప్పగించిన రైల్వే పోలీసులు.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:13 నగరంలోని రైల్వేస్టేషన్లో ప్రయాణికుడు బ్యాగు మరిచిపోగా.. రైల్వే పోలీసులు తిరిగి అప్పగించారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయి నుంచి నిజామాబాద్‌కు వచ్చిన ప్రయాణికుడు మామిడాల నర్సయ్య ఉదయం 7 గంటల సమయంలో రైల్వేస్టేషన్‌లోనే బ్యాగు మరిచిపోయి వెళ్లిపోయాడు. బ్యాగులో ఉన్న ఏటీఎం ఆధారంగా వివరాలు తెలుసుకున్న రైల్వే పోలీసులు నర్సయ్యకు ఫోన్ చేశారు. బ్యాగులో రూ. 1,08,500తో పాటు తులంన్నర బంగారు ఆభరణాలు ఉండగా ప్రయాణికుడు నర్సయ్యకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్



కుబేరుడు. కానిస్టేబుల్ సీనానాయక్. ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చితకబాదిన టీచర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 13: ఈనెల 5న తలనొప్పితో ఇంటికి వెళ్లిన పదవ తరగతి విద్యార్థినిని చితకబాదిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ దుబ్బులోని ఓ పాఠశాలలో పదవ తరగతి



చదువుతున్న విద్యార్థిని క్లాస్ టీచర్ బుధవారం కొట్టడంతో ఆమె చేయి విరిగింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పూర్తి ఆధారాలను సేకరించి టీచర్ పై కేసు నమోదు చేశారు.

# నిరుపేద విశ్వబ్రాహ్మణ అమ్మాయి పెళ్లికిస్వర్ణకార సంఘం చేయూత

పాలకుర్తి,డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్ర నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన అంధుడైన మారోజు శంకరాచారి,సునీత దంపతుల కుమార్తె అఖిల వివాహానికి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మండల స్వర్ణకార సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలా చారి,ఉమ్మడివరంగల్‌జిల్లాసెక్రటరీఎందోటవెంకటాచారి,పట్టణస్వర్ణకారసంఘంఅధ్యక్షుడుముత్తోజురాజు,కార్యదర్శికడార్లభానుచందర్,రావగిరిదామోదర్,నంగునూరు సత్యం, శ్రీపాద శ్రీరాములు,మారోజు బిక్షపతి, మారోజు ఉపేంద్ర చారి, విశ్వనాధుల మోహన చారి,



పెండోట రవీంద్ర చారి, సోమేశ్వర చారి,శివతేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యాకల్యాణం



మఠంపల్లి, డిశంబర్ 13(తెలంగాణ పత్రిక ప్రతినిధి )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద విశ్వబ్రాహ్మణ అమ్మాయి పెళ్ళికి స్వర్ణకార సంఘం చేయూత



పాలకుర్తి,డిసెంబర్ 13(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్ర నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన అంధుడైన మారోజు శంకరాచారి,సునీత దంపతుల కుమార్తె అఖిల వివాహానికి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మండల స్వర్ణకార సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలా చారి,ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ పెందోట వెంకటాచారి,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు,కార్యదర్శి కడార్ల భానుచందర్, రామగిరి దామోదర్,నంగునూరు సత్యం, శ్రీపాద శ్రీరాములు,మారోజు బిక్షపతి, మారోజు ఉపేంద్ర చారి, విశ్వనాధుల మోహన చారి, పెందోట రవీంద్ర చారి, సోమేశ్వర చారి,శివతేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా కర్ణ



వేములవాడ, డిసెంబర్ 13తెలంగాణ దినపత్రిక తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్స్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వంగల కర్ణను నియమిస్తూ గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పై నమోదైన తప్పుడు కేసుల విచారణలో వారికి న్యాయ సహాయం అందించడంలో ముందుంటానని, ప్రతి కార్యకర్త లీగల్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కొన్నూరు రంజిత్ గౌడ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## దిర్శనపెల్లిలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ పండుగ





నూతనకల్ డిసెంబర్13(తెలంగాణ పత్రిక)నూతనకల్ మండలంలో దిర్శనపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ పండుగ సందర్భంగా జల బిందెలు తీసుకెళ్లి జాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుండి బోనం చేసి మహిళలందరు గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లీకి ప్రత్యేక పూజల చేసి ఆర్థిక సుఖసంతోషాలతో ప్రజలందరూ జీవించాలని కోరుకొన్నారు.ఈ వేడుకలలో గ్రామ నాయకులు పాండవుల లింగయ్య మహేష్, అయోధ్య,అశోకు, నూతనకల్ మాజీ ఎంపిటిసి పన్నాల రమమల్లారెడ్డి, ఉప్పల్ రెడ్డి, మల్లారెడ్డి,ప్రజలు అందరూ కలిసి ఆనందోత్సవాలతో పండుగ జరుపుకొన్నారు

# జిల్లా లో 26 కేంద్రాలు.. 7163 మంది అభ్యర్థులు

**-అధికారులు.. సిబ్బందికి శిక్షణ పూర్తి**

**-టీజీపీఎస్సి వెబ్ సైట్ లో అందుబాటులో అభ్యర్థుల హాల్ టికెట్లు**

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్13.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో కలిపి మొత్తం 26 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసింది. పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచింది. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇప్పటికే శిక్షణ అందించారు. ఏర్పాట్లు పూర్తి..టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 7163 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 106 మంది దివ్యంగులు ఉన్నారు. అలాగే డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారు.ఇవీ కేంద్రాలు..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగళ్ళపల్లి, శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తంగళ్ళపల్లి, సెస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గీతానగర్, సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతానగర్, సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పత్తిపాక వీధి సిరిసిల్ల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యానగర్, సిరిసిల్ల, శ్రీ చైతన్య స్కూల్, భావనారుషి నగర్ సిరిసిల్ల, నారాయణ హై స్కూల్ విద్యానగర్ సిరిసిల్ల, కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్) శివనగర్ సిరిసిల్ల, ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ చౌక్ దగ్గర సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేట సిరిసిల్ల, శ్రీ శివాణి డిగ్రీ కళాశాల సర్దార్ నగర్ సిరిసిల్ల, సాయి శ్రీ జూనియర్ కళాశాల ఓల్డ్ బస్సు స్టాండ్ సిరిసిల్ల, అయ్యప్ప డిగ్రీ కళాశాల అనంత నగర్ సిరిసిల్ల, వికాస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్ సిరిసిల్ల, మహతి డిగ్రీ కళాశాల వాసవి నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ సిరిసిల్ల, శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ మెహెర్ నగర్ సిరిసిల్ల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం మండలం వేములవాడ, ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అగ్రహారం మండలం వేములవాడ, ధార్మిక డిగ్రీ కళాశాల మల్లారం రోడ్ వేములవాడ, వైష్ణవి డిగ్రీ కళాశాల కోరుట్ల రోడ్ వేములవాడ, గౌతం మోడల్ స్కూల్ వేములవాడ, వాగ్దేవి డిగ్రీ కళాశాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా వేములవాడ, వివేకానంద జూనియర్ కళాశాల మల్లారం రోడ్ వేములవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.అభ్యర్థులకు సూచనలు..పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని



రావడానికి వీల్లేదు.చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షూస్ వేసుకోవద్దు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు.బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలి. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదు.గంట ముందే చేరుకోవాలి గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీ పీఎస్ సి నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే సౌకర్యాలు కల్పించాము.

# రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గం మారుస్తా

**- చింతలపాలెం మండలమును అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా**

**- చింతలపాలెంలో డబుల్ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 13 రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో 20 కోట్ల రూపాయలతో నిర్మించే మల్లారెడ్డి గూడెం నుండి రమాపురం వరకు వయా రేవూరు 10 కి. మీ డబుల్ రోడ్డుకు జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో హుజూర్నగర్



నియోజకవర్గంను ఇరిగేషన్, త్రాగు నీరు, రోడ్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, విద్య, వైద్యం అన్ని రంగాలలో ముందు ఉంచడం జరిగిందని ఇలాగే రాబోయే కాలంలో అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానని 10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు 7 కి.మీ డబల్ రోడ్డు, 26 కోట్లతో లింగగిరి నుండి కల్మల చెరువు వరకు 13



కి.మీ డబుల్ రోడ్డు, 23 కోట్లతో అమరవరం నుండి ఆలింగాపురం వరకు 11.50 కి.మీ డబుల్ రోడ్లు మంజూరు అయినవని, వీటిని త్వరలో శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ అండ్ బి ఈఈ సీతారాం, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, అధికారులు,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ వద్ద ధర్నా

**- ఇందిరా పార్క్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి.**

**- జి ఏం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**

నర్సంపేట డిసెంబర్ 13( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేట మండం లోనీ గురజాల, లక్నపల్లి,రాజపల్లి,గ్రామాలకు ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్షులకు అందించారు, అనంతరం ముగ్గుంపురం గ్రామంలో నిర్వహించిన శ్రీబీరన్న గొర్రెల పెంపకందార్ల సొసైటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గొల్లకురుమల, గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు,రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహనం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, సొసైటీ భవనాల కోసం నిధులు కేటాయించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ బీరన్న గొర్రెలు,మేకల పెంపకందార్ల



సొసైటీ సభ్యులు కుల పెద్ద బాల కొమురయ్య మరియు రాజ్ కుమార్ , కొమ్మశివ ఎగ్గడి రవి , కుండే రాజ్ కుమార్ , కొమ్మ కటయ్య , పైడిపల్లి బాలరాజు, కొమ్మ కుమారస్వామి, కొమ్మ చంద్రమౌళి , కొమ్మ రాజ్ కుమార్, కొమ్మరాజు , బాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**- పాత రేట్లపైన 50% హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలి**

**- లేబర్ కోడులను రద్దు చేయాలి**

**- 50 సంవత్సరాలు నిండిన హా మాలి కార్మికుడికి 5000 పింఛన్ ఇవ్వాలి**

**- పలువురికి డిమాండ్ తో కూడిన నోటీసులను అందజేత**

నర్సంపేట డిసెంబర్13( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లాలో గతంలో యజమానులతో చేసుకున్న హమాలి తదితర కార్మికుల కూలీరెట్ల, మరియు వేతనాల ఒప్పందం డిసెంబర్ 21వ తేదీతో ముగుస్తున్నందున,ఈ రోజు మిల్ అండ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50% హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని, 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని,



కార్మికులు పనిచేయుచున్న పరిశ్రమలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతికి షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి, పని భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ తో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ కి. ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్ కి, అలాగే ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ దోమకుంట్ల సురేష్ కి, ఐరన్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బూర అశోక్ కి, నర్సంపేట మార్కెట్



కమిటీ సెక్రటరీ సూపర్వైజర్ కి వివిధ సమస్యలతో కూడిన డిమాండ్స్ తో నోటీసు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, భూమా అశోక్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లన్న, జిల్లా నాయకులు మెరుగు జనార్ధన్, మంద మల్లయ్య, ఇప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.